# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారీగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 02 సంచిక : 28, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -27- మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



## ఏపీలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు



- ఏపీఎస్డీఎంఏ అధికారిక ప్రకటన
- ఈసారి ముందుగానే నైరుతి రుతుపవనాలు
- మే 24నే కేరళను తాకిన వైనం
- ఏపీలోనూ ముందుగానే ఎంట్రీ

2లో

## ఢిల్లీలో వారంలోనే 100 మందికి కోవిడ్ పాజిటివ్



భారత్‌లో వెయ్యి దాటిన యాక్టివ్ కేసులు కేరళలో అత్యధికంగా 430 మందికి, మహారాష్ట్రలో 209 మందికి వైరస్ కొవిడ్‌తో మహారాష్ట్రలో నలుగురు, కేరళలో ఇద్దరు, కర్ణాటకలో ఒకరు మృతి

2లో

### పుతిన్‌కు పిచ్చి పిచ్చిపట్టింది

### జెలెన్స్కీ నోరు మూసుకుంటే మంచిది

## డొనాల్డ్ ట్రంప్ ఘాటు వ్యాఖ్యలు



తానప్పుడు అధ్యక్షుడిగా ఉంటే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యేదే కాదన్న ట్రంప్ పుతిన్‌కు పూర్తిగా మతిస్థిమితం తప్పిందని, అనవసరంగా జనాన్ని చంపుతున్నారని ఆరోపణ

2లో



2లో

## సీఎం మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది..

- గద్వాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు
- మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి
- మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం

# మాతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో చూపించాం!

### పాకిస్తాన్‌కు మరోసారి గట్టి వార్నింగ్

- దాహోద్ సభలో పాక్‌ను చీల్చిచెండాడారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నాం
- పిల్లల ముందు తండ్రిని దారుణంగా చంపి ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులకు సవాల్ విసిరారు
- పహల్గామ్ దాడి దృశ్యాలు గుర్తుకు వస్తే ఇప్పటికి కూడా రక్తం మరిగిపోతోంది
- పాక్‌లో 9 ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం
- ప్రమాణస్వీకారానికి 11 ఏళ్లు - జ్ఞాపకాలను విసిరిన మోదీ





గుజరాత్: గుజరాత్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్తాన్‌కు మరోసారి గట్టి వార్నింగ్ ఇచ్చారు. దాహోద్ సభలో పాక్‌ను చీల్చిచెండాడారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పిల్లల ముందు తండ్రిని దారుణంగా చంపి ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులకు సవాల్ విసిరారని అన్నారు. మోదీతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో పాకిస్తాన్‌కు చూపించామన్నారు. పహల్గామ్ దాడి దృశ్యాలు గుర్తుకు వస్తే ఇప్పటికి కూడా తన రక్తం మరిగిపోతోందని మోదీ పేర్కొన్నారు.. భారత మహిళల సింధూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేసినట్టు ప్రకటించారు. మిగతా.. 2లో

## పదవులపై కదలిక



హైదరాబాద్, దిల్లీ: ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) రాష్ట్ర కార్యవర్గానికి తుదిరూపు ఇస్తున్నారు. అతి త్వరలోనే కాంగ్రెస్ అధిష్ఠానం జాబితా ప్రకటించనుందని తాజా సమాచారం. పీసీసీ కార్యవర్గంతో పాటు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆదివారం రాత్రి చర్చలు జరిపారు. పీసీసీ కార్యవర్గం ఖరారులో ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందని వారు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణ, పార్టీ పదవులు ఆశిస్తున్న ముఖ్య నేతల గురించి చర్చించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ చేపడితే ఏయే సామాజిక వర్గాలకు పదవులు ఇవ్వాలనే అంశాన్ని సీఎం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. పీసీసీ కార్యవర్గంలో తొలుత వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను మాత్రమే ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ పదవులకు పోటీ ఎక్కువగా ఉంది. వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా నలుగురు లేదా ఐదుగురికి అవకాశమివ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. వీరిలో ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపీ ఉండవచ్చని తెలుస్తోంది. ఓసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కేటాయించే అవకాశముంది. ఎంపీల్లో బలరాం నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ పదవిని ఆశిస్తున్నట్లు సమాచారం. తనకు ఏ పదవి ఇచ్చినా అంకితభావంతో పనిచేస్తానని బలరాం నాయక్ తెలిపారు. మిగతా.. 2లో



2లో

### దేశానికే ఆదర్శంగా

## తెలంగాణ..

- ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను నియమించాం..
- కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది
- ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు
- ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు
- ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు

## పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా?

- ★రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించాం
- ★ ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నాం
- '★'ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం



నాగర్‌కర్నూల్: భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ. 12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ మిగతా.. 2లో

## దేశాభివృద్ధే ప్రధాని మోదీ లక్ష్యం

- మోదీ హిమాలయ పర్వతాల వంటివారు.. ఎవరికీ తల వంచరు
- ఓట్ల కోసం మోదీ ఆలోచించరు




అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓట్ల గురించి ఆలోచించరని, దేశ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. హిమాలయ పర్వతాలు ఎలా తలవంచవో, అదే విధంగా మోదీ కూడా ఎక్కడా, ఎవరికీ తలవంచరని ఆయన ప్రశంసించారు. ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశంలో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రగతికి ప్రధాని మోదీ ఇస్తున్న ప్రాధాన్యతకు 'పీఎం-జన్ మన్' కార్యక్రమమే నిదర్శనమని మిగతా.. 2లో




2లో

## కడపలో మహానాడుకు సర్వం సిద్ధం..

- పసుపుమయమైన నగరం, కీలక తీర్మానాలపై ఉత్కంఠ
- కడప జిల్లాలో తొలిసారి తెలుగుదేశం పార్టీ మహానాడుకు ఏర్పాట్లు పూర్తి
- నగరం మొత్తం పసుపు తోరణాలు, ఫ్లెక్సీలు
- స్వచ్ఛతకు ప్రాధాన్యమిస్తూ "స్వచ్ఛ మహానాడు",




2లో

## పుతిన్ హెలికాప్టర్ ను టార్గెట్ చేసిన ఉక్రెయిన్... డ్రోన్ ను మధ్యలోనే అడ్డుకున్న రష్యా!

- ఉక్రెయిన్ డ్రోన్ దాడి నుంచి తృటిలో తప్పించుకున్న పుతిన్
- పుతిన్ ఎయిర్ రూట్‌లో ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్ ను మార్గమధ్యంలోనే కూల్చివేసిన రష్యా ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్
- ఉద్దేశపూర్వకంగా జరిపిన దాడి యత్నంగా భావిస్తున్న రక్షణ విభాగం

## దేశీయ సౌర విద్యుత్ ఉత్పత్తిలో ఏపీకి పెద్దపీట



- ★2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి దేశ లక్ష్యమన్న చంద్రబాబు
- ★దేశీయంగా సౌర పరికరాల తయారీ సామర్థ్యం పెంపుపై కేంద్రం దృష్టి
- ★సౌర విద్యుత్ తయారీని ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వ సమగ్ర విధానం
- ★రాష్ట్రంలో లక్షల ఉద్యోగాల కల్పన

అమరావతి: సౌర విద్యుత్ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, భారత్ సౌర తయారీ కేంద్రంగా రాష్ట్రం ఎదుగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా.. 2లో

## వన్ నేషన్-వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యమే

- 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' దేశానికి అవసరమైన మార్పు
- భారత్‌కున్న సామర్థ్యం రీత్యా ఇది ఆచరణ సాధ్యమే
- "మనసు ఉంటే మార్గం ఉంటుంది. ముందు ప్రారంభిస్తే.. మార్గంలో వచ్చే అడ్డంకులు అధిగమించొచ్చు
- సమస్యలు లేవని చెప్పను.. కానీ వాటిని అధిగమించగలం.



చెన్నై: చెన్నైలో జరిగిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ సమావేశంలో పాల్గొన్న జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడులో చాలాకాలం పాటు పెరిగాను.. తమిళనాడును వదిలి ముప్పై ఏళ్లు అయ్యింది.. నేను తమిళనాడు వదిలి పెట్టి వెళ్లాను.. కానీ, నన్ను తమిళనాడు వదలలేదు.. తమిళనాడు నాపై చాలా ప్రభావం చూపించింది ఇక్కడే రాజకీయ, సినిమా, ఆధ్యాత్మిక భావన, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాను.. అందుకే తమిళనాడు అంటే నాకు ప్రత్యేకమైన గౌరవం, ఇష్టం.. తమిళనాడు నాకు నేర్పిన పాఠం.. నా జీవితంపై చాలా ప్రభావం చూపిందన్నారు.. అయితే, వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై చాలా అబద్ధపు ప్రచారాలు జరుగుతున్నాయి.. ఎన్నికల ఫలితాలు అప్పుడు ఈవీఎం గురించి మాట్లాడినట్లుగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై నేతలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.. మిగతా.. 2లో

'వన్ నేషన్-వన్ ఎలక్షన్' దేశానికి అవసరమైన మార్పు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. భారత్‌కున్న సామర్థ్యం రీత్యా ఇది ఆచరణ సాధ్యమేనని చెప్పారు. చెన్నైలో 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. "మనసు ఉంటే మార్గం ఉంటుంది. ముందు ప్రారంభిస్తే.. మార్గంలో వచ్చే అడ్డంకులు అధిగమించొచ్చు. సమస్యలు లేవని చెప్పను.. కానీ వాటిని అధిగమించగలం. ఈవీఎంలపై ఆరోపణలు అర్థ రహితం. 2019లో అవే ఈవీఎంలతో వైకాపా గెలిచింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా కూటమి గెలవబోతోంది. మోదీ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుడు. ఆయన నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# ఢిల్లీలో వారంలోనే 100 మందికి కొవిడ్ పాజిటివ్

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో కొవిడ్ మహమ్మారి మరోసారి కలకలం రేపుతోంది. వారం రోజుల్లో నగరంలో వందకు పైగా కొత్త కేసులు నమోదయ్యాయి. 2020 నుంచి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలను బలిగొన్న ఈ వైరస్ మళ్లీ పుంజుకోవడం ఆందోళన కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,009కి చేరినట్లు కేంద్ర కొవిడ్-19 సమాచార నివేదిక వెల్లడించింది. ఒక్క ఢిల్లీలోనే 104 యాక్టివ్ కేసులు ఉండగా, వీటిలో 99 కేసులు గత వారం రోజుల్లోనే నమోదవడం గమనార్హం. రాష్ట్రాల వారీగా కేరళలో 430 మంది, మహారాష్ట్రలో 209 మంది, ఢిల్లీలో 104 మంది కొవిడ్ బాధితులు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. గుజరాత్‌లో 83, కర్ణాటకలో 47, ఉత్తరప్రదేశ్‌లో 15, పశ్చిమ బెంగాల్‌లో 12 చొప్పున యాక్టివ్ కేసులు నమోదయ్యాయని తెలిపింది. కొవిడ్ కారణంగా మహారాష్ట్రలో నలుగురు, కేరళలో ఇద్దరు, కర్ణాటకలో ఒకరు మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. అయితే, అండమాన్ నికోబార్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, బీహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ వంటి రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రస్తుతం ఒక్క యాక్టివ్ కేసు కూడా నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

### పుతిన్‌కు పిచ్చి పిచ్చిపట్టింది

### జెలెన్‌స్కీ నోరు మూసుకుంటే మంచిది

# డొనాల్డ్ ట్రంప్ ఘాటు వ్యాఖ్యలు

అమెరికా: రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ఇద్దరినీ లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. అప్పట్లో తాను అధికారంలో ఉండి ఉంటే ఈ యుద్ధం అసలు మొదలయ్యేదే కాదని స్పష్టం చేశారు. వారాంతంలో ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన భారీ వైమానిక దాడుల్లో చిన్నారులతో సహా పలువురు పౌరులు మరణించిన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' లో ట్రంప్ స్పందిస్తూ.. ఒకప్పుడు పుతిన్‌తో తనకు మంచి సంబంధాలు ఉండేవని, కానీ ఇప్పుడు ఆయనకు "పూర్తిగా పిచ్చిపట్టింది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. "రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నాకు ఎప్పుడూ మంచి సంబంధాలే ఉండేవి. కానీ ఆయనకు ఏదో అయింది. ఆయనకు పూర్తిగా మతి స్థిమితం తప్పింది! సైనికులనే కాదు, అనవసరంగా చాలా మందిని చంపేస్తున్నారు. ఉక్రెయిన్‌లోని నగరాలపైకి ఎలాంటి కారణం లేకుండానే క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తున్నారు" అని ట్రంప్ రాసుకొచ్చారు. అంతేకాకుండా, "పుతిన్ ఉక్రెయిన్‌లో కొంత భాగాన్ని కాదు, మొత్తం ఉక్రెయిన్‌ను కోరుకుంటున్నారని నేను ఎప్పుడూ చెబుతూనే ఉన్నాను. బహుశా అదే నిజమని ఇప్పుడు రుజువవుతోంది. కానీ ఆయన అలా చేస్తే, అది రష్యా పతనానికి దారితీస్తుంది!" అని ట్రంప్ హెచ్చరించారు. అమెరికా మౌనం పుతిన్‌కు ధైర్యాన్నిస్తోందంటూ ఇటీవల జెలెన్‌స్కీ చేసిన ఆరోపణలకు కూడా ట్రంప్ బదులిచ్చారు. జెలెన్‌స్కీ మాటతీరును తప్పుబడుతూ "అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఇలా మాట్లాడటం ద్వారా తన దేశానికి ఎలాంటి మేలు చేయడం లేదు. ఆయన నోటి నుంచి వచ్చే ప్రతి మాటా సమస్యలను సృష్టిస్తోంది. నాకది నచ్చడం లేదు, ఇకనైనా ఇది ఆగాలి. రష్యా, ఉక్రెయిన్ మధ్య ఘర్షణ చెలరేగిన సమయంలో నేను అధ్యక్షుడిగా ఉంటే ఈ యుద్ధం ఎప్పటికీ మొదలయ్యేది కాదు" అని ట్రంప్ స్పష్టం చేశారు. రష్యా వైమానిక దాడులపై ఆదివారం సాయంత్రం వరకు మౌనంగా ఉన్న ట్రంప్.. ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ పుతిన్‌పై విమర్శలు చేశారు. "ఆయన చాలా మందిని చంపుతున్నారు. ఆయనకేమైందో నాకు అర్థం కావడం లేదు. అసలు ఆయనకు ఏమైంది? చాలా మంది ప్రాణాలు తీస్తున్నారు. ఈ విషయం నాకు సంతోషాన్నివ్వడం లేదు" అని పుతిన్‌ను ఉద్దేశించి ట్రంప్ అన్నారు. ఈ వివాదం నుంచి తనను తాను దూరం చేసుకునే ప్రయత్నం చేసిన ట్రంప్ ఈ యుద్ధానికి జెలెన్‌స్కీ, పుతిన్, అప్పట్లో తన తర్వాత అధ్యక్షుడైన జో బైడెన్‌లే బాధ్యులని పునరుద్ఘాటించారు. "ఇది జెలెన్‌స్కీ, పుతిన్, బైడెన్‌ల యుద్ధం.. 'ట్రంప్' యుద్ధం కాదు. తీవ్ర అసమర్థత, విద్వేషం వల్ల మొదలైన ఈ భయంకరమైన మంటలను ఆర్పడానికి మాత్రమే నేను సహాయం చేస్తున్నాను" అని ట్రంప్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 2022లో పూర్తిస్థాయి యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరు దేశాల మధ్య జరిగిన అతిపెద్ద ఖైదీల మార్పిడి (ఇరువైపులా సుమారు 1,000 మంది ఖైదీల విడుదల) జరిగిన కొద్ది రోజులకే రష్యా ఈ దాడులకు పాల్పడింది. వాయవ్య జైటోమిర్ ప్రాంతంలో జరిగిన తాజా దాడుల్లో ఎనిమిది, పన్నెండేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులతో పాటు 17 ఏళ్ల టీనేజర్ మరణించినట్లు ఉక్రెయిన్ అధికారులు ధ్రువీకరించారు. ఇటీవలి హింసాత్మక ఘటనల నేపథ్యంలో రష్యాపై మరింత కఠినమైన ఆంక్షలు విధించే అంశాన్ని తాను పరిశీలిస్తున్నట్టు కూడా ట్రంప్ సూచించారు. అయితే, ఈ విషయంలో ట్రంప్ వైఖరి, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కాంగ్రెస్‌కు ఈ వారం మొదట్లో వెల్లడించిన దానికి భిన్నంగా ఉన్నట్టు తెలుస్తోంది. చర్చలకు రష్యాను నిరుత్సాహపరిచే అవకాశం ఉన్నందున, ఈ సమయంలో ఆంక్షలు విధిస్తామని బెదిరించడం సరికాదని ట్రంప్ భావిస్తున్నట్టు రూబియో చెప్పారని సమాచారం.

### పుతిన్ హెలికాప్టర్ ను టార్గెట్ చేసిన ఉక్రెయిన్...

# డ్రోన్ ను మధ్యలోనే అడ్డుకున్న రష్యా!

రష్యా: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ డ్రోన్ దాడికి పాల్పడింది. అయితే, ఈ దాడి నుంచి పుతిన్ తృటిలో తప్పించుకున్నారని రష్యా అధికారులు వెల్లడించారు. సమస్యాత్మక సరిహద్దు ప్రాంతమైన కుర్స్క్‌లో అర్ధరాత్రి దాటిన తర్వాత పుతిన్ పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ బలగాలను ఆ ప్రాంతం నుంచి తరిమికొట్టినట్లు ఏప్రిల్‌లో రష్యా ప్రకటించినప్పటి నుంచి కుర్స్క్ ప్రాంతంలో పుతిన్ పర్యటించడం ఇదే తొలిసారి. పుతిన్ ప్రయాణిస్తున్న మార్గంలోకి ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్‌ను రష్యా ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ మధ్యలోనే అడ్డుకుని కూల్చివేసిందని అధికారులు తెలిపారు. అధ్యక్షుడి కాన్వాయ్‌ను గాల్లో ఉండగానే ఢీకొట్టే లక్ష్యంతో ఈ దాడి జరిగిందని రక్షణ విభాగంలోని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నట్లు రష్యా మీడియా వెల్లడించింది. ఈ ఘటనపై రష్యా భద్రతా ఏజెన్సీలు విచారణ జరుపుతున్నాయి. ఉక్రెయిన్ డ్రోన్ ఏ విధంగా కుర్స్క్ ఎయిర్ స్పేస్‌ను ఉల్లంఘించింది? ఇది హత్యాయత్నమా? కీవ్ సైకలాజికల్ స్ట్రాటజీలో ఇదొక భాగమా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ..

● ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను నియమించాం..

హైదరాబాద్: సచివాలయంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

### సీఎం మాటలు వింటుంటే

## ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది..




హైదరాబాద్: గద్వాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు నాయకులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# వన్ నేషన్-వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యమే

మొదటి పేజి తరువాయి



ఇక, డీఎంకేపై పంచ్‌లు వేశారు పవన్ కల్యాణ్.. ఎన్నికలలో వారు గెలిస్తే ఈవీఏంలు సూపర్ అంటారు.. ఓడిపోతే ఈవీఏంలు ట్యాంపరింగ్ అంటారా? అని నిలదీశారు. అదేలా వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై రెండు మాట్లాడుతారు గతంలో కరుణానిధి వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మద్దతుగా మాట్లాడితే అప్పుడు అద్భుతం అన్నారు ఇప్పుడు మళ్లీ అదే వన్ నేషన్, వన్ ఎలక్షన్ అంటే డీఎంకే నేతలు మోసం అంటున్నారు.. డీఎంకే నేతల తీరు ఎలా ఉందంటే అత్త పగలు కొడితే పాత కుండా.. కోడలు పగలు కోడితే కోత్త కుండా అంటూ తమిళంలో సామెత చెప్పారు.. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది.. దేశానికి, తమిళనాడుకు కొత్తదేమీ కాదు 1952-67 వరకు ఒకేసారి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు జరిగాయి వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనేది కోరుకున్నది మాజీ సీఎం దివంగత కరుణానిధి .. ఇప్పుడు వారి కూమారుడు స్టాలిన్ వద్దు అంటున్నారు అని మండిపడ్డారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ల వల్ల ప్రాంతీయ పార్టీలకు నష్టం జరుగదు అన్నారు పవన్ కల్యాణ్.. అందుకు ఉదాహరణే గత రెండు ఎన్నికలలో ఏపీ, తెలంగాణ ప్రాంతీయ పార్టీ గెలుస్తున్నాయి. తెలంగాణలో టీఆర్ఎస్ వరుసగా రెండు సార్లు గెలిచింది.. ఏపీలో 2014 టీడీపీ, 2019లో మరో పార్టీ గెలిచింది.. గత ఎన్నికలలో కూటమీ ప్రభుత్వం ఎంపీ, అసెంబ్లీలో ఎన్నికలలో గెలిచింది.. ఆ గెలుపు ప్రాంతీయ పార్టీలే కీలకంగా ఉన్నాయి అని గుర్తుచేశారు.. ఒడిస్సా, తెలంగాణలో పరిస్థితులు భిన్నంగా ఉంటాయి అక్కడ బీజేపీ లబ్ధి పొందలేదు. .ఆశించినంత గెలవలేదు కదా..? అని ప్రశ్నించారు. కానీ, ప్రాంతీయ పార్టీలకు నష్టం జరుగుతుందని డీఎంకే చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.. వన్ నేషన్ ,వన్ ఎలక్షన్ పై కరుణానిధి పుస్తకం లో రాశారు డీఎంకే అధినేత స్టాలిన్ ఒకసారి వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై పునరాలోచించుకోవాలని సూచించారు.. నేను దక్షిణాదినేతనే నేను ప్రాంతీయ పార్టీ అధ్యక్షుడు నే అంతిమంగా ప్రజలకు ఏది మంచి జరుగుతుందో ఆ దిశగానే ఆలోచించాలి.. వ్యక్తిగత లబ్ది కోసం ఆలోచించకూడదు.. ఈ వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనేది కరుణానిధి కళ ఆయన డ్రీమ్ అది దేశంలో ఎప్పుడూ ఎక్కడో ఒకచోటా ఎన్నికల జరగడం వల్ల ఇబ్బందులు పడాల్సివస్తోంది దానివల్ల డబ్బులు, టైం, అభివృద్ధి పై ఎఫెక్ట్ పడుతుంది.. వాటి అన్నిటికి చెక్ పెట్టడానికే వన్ నేషన్, వన్ ఎలక్షన్.. ఎప్పుడు ఎలక్షన్లో ఉండడంవల్ల అధికారులు నేతలు దానిపైనే దృష్టి పెడుతున్నారు దానివల్ల అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు పవన్ కల్యాణ్..

### దేశీయ సౌర విద్యుత్

# ఉత్పత్తిలో ఏపీకి పెద్దపీట

అమరావతి: సౌర విద్యుత్ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, భారత్ సౌర తయారీ కేంద్రంగా రాష్ట్రం ఎదుగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. దేశం నిర్దేశించుకున్న హరిత లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా, స్థానికంగానే సౌర విద్యుత్ పరికరాల తయారీని ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. 2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని సాధించాలనేది మన దేశపు సమున్నత లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అన్ని రకాల పరికరాలను దేశీయంగానే తయారుచేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సౌర విద్యుత్ పరికరాల తయారీని ప్రోత్సహించేందుకు ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించి అమలుచేస్తోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు సత్ఫలితాలనిస్తున్నాయని, దీని ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు భారతదేశ సౌర విద్యుత్ తయారీ కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి మరింత మంది తయారీదారులను ఆకర్షించడం ద్వారా, భారతదేశ హరిత ఇంధన పరివర్తన ప్రక్రియలో మన రాష్ట్రం చురుకైన పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, ఈ పరిశ్రమల ద్వారా మన రాష్ట్ర ప్రజలకు లక్షలాదిగా ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

### కడపలో మహానాడుకు

# సర్వం సిద్ధం..

పసుపుమయమైన నగరం, కీలక తీర్మానాలపై ఉత్కంఠ

కడప : కడప జిల్లా చరిత్రలో తొలిసారి తెలుగుదేశం పార్టీ మహానాడుకు వేదికైంది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా పూర్తయ్యాయి. కడప నగరం మొత్తం పసుపు తోరణాలు, పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో నిండిపోయి, పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. రేపు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కడపకు రానుండటంతో మిగిలిన పనులు కూడా నూటికి నూరు శాతం పూర్తవుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి. మహానాడు ఏర్పాట్లపై టీడీపీ సీనియర్ నేత, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి మాట్లాడుతూ దాదాపు 20 కమిటీలు నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. సుమారు యాభై వేల మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, వారికి తగ్గట్టుగా సభా ప్రాంగణం, భోజన వసతులు సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ మహానాడును "స్వచ్ఛ మహానాడు"గా, "జీరో వేస్ట్ ఈవెంట్"గా నిర్వహిస్తున్నామని, పర్యావరణ హితమైన వస్తువులనే వాడుతున్నామని తెలిపారు. మహానాడులో చర్చించాల్సిన తీర్మానాలపై ఇప్పటికే చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ సీనియర్ నేతలతో సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టం, ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, యువతకు, మహిళలకు ప్రాధాన్యం వంటి అంశాలపై ప్రధానంగా తీర్మానాలు ఉంటాయని తెలుస్తోంది. ముఖ్యంగా రాయలసీమ అభివృద్ధి, కడప జిల్లాకు సంబంధించిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వంటి అంశాలపై కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు ఆశిస్తున్నాయి. గతంలో రాయలసీమ అభివృద్ధికి పాటుపడింది తెలుగుదేశం పార్టీయేనని, ఈసారి ఈ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేస్తామని నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ కడప గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా మహానాడు నిర్వహిస్తున్నామని అన్నారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా మహానాడు విజయవంతానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కడప జిల్లాకు, రాయలసీమకు మేలు చేకూరుతుందని, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా?

ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. "ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటుంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నాం." అని భట్టి విక్రమార్క అన్నారు.

## ఏపీలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు

అమరావతి: వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రజలకు చల్లని కబురు అందింది. నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది ముందుగానే దేశంలోకి ప్రవేశించి, కేరళ అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో కూడా అడుగుపెట్టాయి. రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలోకి సోమవారం ప్రవేశించడంతో వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతుల్లో ఆశలు చిగురించాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణ సమయం కంటే ఎనిమిది రోజుల ముందుగా, మే 24వ తేదీనే కేరళ తీరాన్ని తాకాయి. గతంలో 2009వ సంవత్సరం మే 23న సాధారణం కంటే ముందుగానే రుతుపవనాలు కేరళను పలకరించినట్లు వాతావరణ శాఖ నివేదికలు చెబుతున్నాయి. దాదాపు 16 సంవత్సరాల తర్వాత రుతుపవనాలు మరోసారి ముందుగా పలకరించాయి. ఇవి సోమవారం నాటికి రాయలసీమ ప్రాంతమంతటా విస్తరించాయి. శ్రీ సత్యసాయి జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇవి ప్రవేశించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో, రాబోయే కొద్ది రోజుల్లో రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు కూడా నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రుతుపవనాల రాకతో రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వాతావరణం చల్లబడింది. రైతులు ఖరీఫ్ సాగు పనులకు సిద్ధమవుతున్నారు. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురిసి, రాష్ట్రంలోని జలాశయాలు నిండుతాయని, వ్యవసాయానికి, తాగునీటికి ఇబ్బందులు తొలగిపోతాయని ప్రజలు ఆశిస్తున్నారు. అధికారులు కూడా రుతుపవనాల కదలికలను నిశితంగా పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారు.

## మాతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో చూపించాం!

మొదటి పేజి తరువాయి



పహల్గామ్ దాడికి భారత ప్రజలు కోరుకున్న రీతిలో ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పాక్‌లో 9 ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భారతదేశ మహిళలకు హాని కలిగించేవారు లేదా ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసేవారు మట్టిలో కలవాల్సిందేనని వార్నింగ్ ఇచ్చారు. పహల్గామ్ ఘటన దేశాన్ని కదిలించింది.. కఠినమైన చర్య తీసుకోవాలని అంతా డిమాండ్ చేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఏప్రిల్ 22న, దాడి చేసిన వారిని ఆపరేషన్ సిందూర్ తో మట్టిలో కలిపేశామన్నారు. సైన్యానికి స్వేచ్ఛా హస్తం ఇచ్చామని.. దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది తాము సాధించి చూపించామన్నారు. మహిళల సిందూరాన్ని తొలగించే ధైర్యం చేయండి.. ఇక మీ పరిస్థితి ఎలా ఉంటుందో చూపిస్తాం అంటూ.. ప్రధాని మోదీ పాకిస్తాన్, ఉగ్రవాదులను హెచ్చరించారు.

ప్రమాణస్వీకారానికి 11 ఏళ్లు - జ్ఞాపకాలను విసిరిన మోదీ

11 ఏళ్ల క్రితం ఇదే రోజు ప్రధాని పగ్గాలు చేపట్టానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రయాణంలో మే 26ని ఒక ముఖ్యమైన రోజని పేర్కొన్నారు. 2014లో ఇదే తేదీన తాను తొలిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని ఆయన గుర్తు చేసుకున్నారు. 'ఈ రోజు మే 26. 2014లో ఇదే తేదీన, నేను మొదటిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాను మొదట, గుజరాత్ ప్రజలు నన్ను ఆశీర్వదించారు, తరువాత కోట్లాది మంది భారతీయులు నన్ను ఆశీర్వదించారు. అంటూ మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో ప్రధాని మోదీ ప్రసంగం జాతీయ భద్రత, దేశ గౌరవం, అభివృద్ధి అంశాలను స్పృశించింది. మహిళల సింధూరాన్ని తొలగించాలనుకునే ఉగ్రవాదులు మట్టిలో కలిసిపోతారు అన్న ఆయన మాటలు దేశవ్యాప్తంగా ప్రజలలో భద్రత పట్ల నమ్మకాన్ని పెంచాయి. రైలు ఇంజిన్ ప్రాజెక్టు ప్రారంభం ద్వారా ఆయన అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటును చాటిచెప్పారు.వడోదర తర్వాత దాహోద్‌కు వెళ్లిన ప్రధాని, భారతీయ రైల్వేలకు కొత్త గిఫ్ట్ ఇచ్చారు. దాహోద్‌లో రైలు ఇంజిన్ల తయారీ కర్మాగారాన్నిదేశానికి అంకితం చేశారు ప్రధాని మోదీ . ఈ ప్లాంట్‌లో తయారైన తొలి ఎలక్ట్రిక్ రైల్ ఇంజిన్‌కు ప్రధాని పచ్చజెండా ఊపారు. - భారతీయ రైల్వేల లోడింగ్ కెపాసిటీ పెంచబోతున్నాయి ఈ రైలు ఇంజిన్లు. ఇక్కడ 9000 హార్స్‌పవర్ సామర్థ్యమున్న ఎలక్ట్రిక్ రైలు ఇంజిన్ల ఉత్పత్తి చేస్తారు. వేలాది కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.



# పదవులపై కదలిక

మంత్రి పదవులకు ఎక్కువ మంది పోటీపడుతుండటంతో అందులో సర్దుబాటు చేయలేని ఎమ్మెల్యేకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వడంపై చర్చలు సాగుతున్నాయి. జిల్లాలవారీగా 2017 నుంచి కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీ కోసం పనిచేసిన ముఖ్యనేతల పేర్లు, వారి వివరాలను ఇప్పటికే ఏఐసీసీ సేకరించింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల అభిప్రాయాలను కూడా తీసుకుంది. ఎవరికి ఏ పదవి ఇవ్వాలనే అంశంపై అధిష్ఠానానికి ఇప్పటికే స్పష్టత ఉందని సీనియర్ నేతలు తెలిపారు. ఒక్కో పదవికి ముగ్గురి పేర్లను పీసీసీ ప్రతిపాదించినట్లు సమాచారం. ఏ ఒక్క సామాజికవర్గానికి రెండు పదవులు ఇవ్వకూడదనే విధానం అనుసరించనున్నారు. ఉదాహరణకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులను ఒకే సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి ఇవ్వరు.


మంత్రి పదవులకు పోటాపోటీ..

మంత్రి పదవులకు ఒకే సామాజికవర్గానికి చెందిన పలువురు పోటీపడుతుండటంతో ఆ విషయంలో ఏం చేయాలనే దానిపై పార్టీ పరిశీలిస్తోంది. తెలంగాణలో మాదిగల జనాభా ఎక్కువగా ఉన్నా పదవులు తక్కువగా వచ్చాయని, మంత్రివర్గ విస్తరణలో తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందువల్ల మాదిగలకు మంత్రి పదవులు దక్కాలని వారు విన్నవించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు ఈ వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఒకరు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో తమ వర్గానికి న్యాయం జరగలేదని, మంత్రివర్గ విస్తరణలోనైనా సర్దుబాటు చేయాలని కోరినట్లు ఆయన వివరించారు. మంత్రివర్గ విస్తరణ చేపడితే బీసీ, ఎస్సీ, ఓసీ, మైనార్టీలకు ఒక్కో పదవి ఇచ్చే అవకాశాలను అధిష్ఠానం పరిశీలిస్తోంది. అయితే, ఒక్కో సామాజికవర్గంలోనే ఎక్కువ మంది పోటీపడుతుండటంతో వారిలో ఎవరికివ్వాలనే దానిపైనే చర్చలు సాగుతున్నట్లు పార్టీ వర్గాలు వివరించాయి.

తిరుగు ప్రయాణం విరమించుకొని దిల్లీలోనే..

రెండు రోజుల పర్యటన నిమిత్తం దిల్లీకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశానికి హాజరైన అనంతరం ప్రధాని మోదీ, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రిని కలిశారు. ఆదివారం రాత్రి వరకూ దిల్లీలోని అధికార నివాసంలోనే ఉన్నారు. రాష్ట్రానికి చెందిన పార్టీ ఎంపీలతో ఇష్టాగోష్ఠిగా సమావేశమయ్యారు. ఆదివారం రాత్రి 8 గంటలకు హైదరాబాద్ తిరిగి వెళ్లాల్సి ఉండగా.. ఆ తర్వాత కేసీ వేణుగోపాల్ అపాయింట్‌మెంట్ ఖరారవడంతో రాత్రి 9.30 గంటలకు బయలుదేరాలనుకున్నారు. కానీ, సమావేశం ముగిసిన తర్వాత హైదరాబాద్ ప్రయాణాన్ని విరమించుకొని దిల్లీలోనే ఉండిపోయారు. సోమవారం వేణుగోపాల్‌తో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ శాసనసభలో ఆమోదించిన బిల్లును కేంద్రానికి పంపిన నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో సామాజిక న్యాయసదస్సు నిర్వహించబోతున్నారు. ఇందులో ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# దేశాభివృద్ధే ప్రధాని మోదీ లక్ష్యం



'పీఎం-జన్ మన్' కార్యక్రమమే నిదర్శనమని పవన్ తెలిపారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎప్పుడూ ఓట్ల గురించి ఆలోచించరు. దేశాభివృద్ధే లక్ష్యంగా ఆయన తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్న ఈ కార్యక్రమం ద్వారా అత్యంత వెనుకబడిన గిరిజన సమూహాలు (పీవీటీజీ) నివసించే ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించగలుగుతున్నాం" అని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో "పీఎం-జన్ మన్" పథకం అమలు తీరును వివరిస్తూ, "కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.555.61 కోట్ల నిధులతో రాష్ట్రంలో 612.72 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మిస్తున్నాము. ఇవన్నీ పీవీటీజీ ఆవాసాలను కలిపే రోడ్లే. వీటి ద్వారా ఏడు జిల్లాల్లోని 239 పీవీటీజీ ఆవాసాలకు రోడ్డు మార్గాలు ఏర్పడుతున్నాయి. తద్వారా సుమారు 50 వేల మంది గిరిజనులకు రవాణా సౌకర్యం కలుగుతుంది" అని పవన్ పేర్కొన్నారు. ఓట్లు వస్తాయో లేదో అని చూడకుండా, ప్రతి ఒక్కరికీ, అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి ఫలాలు అందాలన్నదే ప్రధాని సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. ఈ స్ఫూర్తితోనే ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. "ఆపరేషన్ సిందూర్" వంటి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ప్రజల రక్షణతో పాటు వారి భవిష్యత్తు గురించి ప్రధాని మోదీ ఆలోచించారని, దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఆయనదేనని పవన్ కల్యాణ్ కొనియాడారు. కుల గణన ఆవశ్యకతను కూడా ఆయన నొక్కి చెప్పారు. "దేశంలో ఉన్న కులాల పరిస్థితులు, వారి జీవన విధానం, వృత్తులు, స్థితిగతులు తెలుసుకోవడానికి కుల గణన ఎంతో అవసరం. వారి జీవనోపాధిని మెరుగుపరచడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలి, ఏ పథకాలు తీసుకురావాలో పాలకులకు స్పష్టత వస్తుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర కేబినెట్ ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిందని పవన్ వెల్లడించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ రాష్ట్రంలో మూడు నెలల పాటు పర్యటించి రూపొందించిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## నగర రవాణా వ్యవస్థను మరింత సులభతరం....
## 25 కోట్ల రూపాయలతో రామగుండం హైవే సర్వీస్ రోడ్ అభివృద్ధి పనులు....
## రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్...





రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 26. రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సోమవారం రామగుండం హైవే లో చేపట్టిన సర్వీస్ రోడ్ విస్తరణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ పనులకు సుమారు రూ. 25 కోట్లు ఖర్చు అవుతుందని, నగర రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.పరిశీలన సందర్భంగా ఆయన ఆర్‌బి (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) శాఖ, సింగరేణి మున్సిపల్ అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అత్యుత్తమ నాణ్యతతో, నిర్దేశిత కాలపట్టికలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రామగుండం హైవే అనేది స్థానిక ప్రజలకు మాత్రమే కాదు, పారిశ్రామిక అవసరాలకూ కీలక మార్గం. ట్రాఫిక్ భద్రత, వాహనదారుల సౌకర్యం కోసం సర్వీస్ రోడ్ విస్తరణ ఎంతో అవసరం. ప్రభుత్వ అభివృద్ధి పథకాల్లో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు," అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.స్థానిక ప్రజలు అభివృద్ధి పనులను హర్షంగా స్వీకరిస్తున్నారని, ప్రజా సహకారంతో రామగుండం మరింత అభివృద్ధి మార్గంలో దూసుకెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తవ్వా భరత్ సింహారెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు భోజన వితరణ



పొదిలి ( జనం రిపోర్టర్ ) : ఈ రోజు తవ్వా భరత్ సింహారెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా, వారి కుటుంబ సభ్యులు సూచన మేరకు, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి ప్రాంతంలోని నిరుపేదలకు ఆహారం అందించబడింది. ఈ పుణ్యకార్యం ద్వారా, పుట్టినరోజు వేడుకలను సంప్రదాయ రీతిలో కాకుండా, సమాజానికి ఉపయోగపడే రీతిలో జరుపుకోవడం జరిగింది."జీవితంలో మనం అందించే ప్రతి సహాయం, ఆపదలో ఉన్న మనిషికి ఆశగా నిలుస్తుంది అదే నిజమైన పుట్టినరోజు వేడుక."తవ్వా భరత్ సింహారెడ్డి గారు వ్యక్తిగతంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఈరోజు నిర్వహించిన భోజన వితరణ కార్యక్రమం ద్వారా ఆయన మనసు నిరుపేదలతో ఉందని అందరికీ చూపించగలిగింది

## పొదిలిలో అన్నదానంతో విలసిల్లిన శ్రీ జిల్లా ప్రవీణ్ కుమార్ శ్రీమతి వనిత గారి 29వ వివాహ వార్షికోత్సవం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : కరీంనగర్ వాస్తవ్యులు, సుసాల గోత్రానికి చెందిన శ్రీ జిల్లా ప్రవీణ్ కుమార్ గారు మరియు శ్రీమతి వనిత గారు, సంతోషకరమైన 28 సంవత్సరాల వైవాహిక జీవితాన్ని పూర్తి చేసుకుని, 29వ వివాహ వార్షికోత్సవంలోకి అడుగు పెట్టారు. ఈ అద్భుత సందర్భాన్ని మరింత పవిత్రతతో జరుపుకునేందుకు, హెూప్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్తంగా పొదిలి ప్రాంతంలోని ఒక ప్రాంతంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.వారు వ్యక్తిగతంగా ఈ వేడుకకు హాజరుకాకపోయినప్పటికీ, వారి స్ఫూర్తితో ఆహారం వండించి, పేదలకు వితరణ చేసిన ఫౌండేషన్ కార్యకర్తలు ఎంతో సంతృప్తిని పొందారు.ఈ సందర్భం ద్వారా "పుట్టినరోజులు, వార్షికోత్సవాలు ఇవన్నీ కేవలం మనకే కాదు, సమాజానికి ఉపయోగపడే సందర్భాలుగా మారాలి" అనే వారి మనసు బయటపడింది."మన జీవితం ప్రేమతో నిండినప్పుడు, ప్రతి వేడుక ఒక సమాజానికి ఆశ చూపించే దీపంలా మారుతుంది."ఈ విశిష్ట ఆచరణతో, శ్రీ జిల్లా ప్రవీణ్ కుమార్ గారు, శ్రీమతి వనిత గారి దంపతులు మానవతా విలువలకు ప్రాముఖ్యతనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు.

## కోవిడ్-19 మళ్ళీ పెరిగి ఆక్సిజన్ స్థాయిలు పడిపోయే సమయాల్లో, భయపడవద్దు. "ఆస్పిడోస్పెర్మా"




( జనం రిపోర్టర్ ) : డ్రాప్స్ అనే హెూమియోపతి ఔషధం దుకాణాలలో లభిస్తుంది. దానిని కొని 20 చుక్కలను ఒక గ్లాసు నీటిలో కలిపి, రోగికి ఇవ్వండి. ఆక్సిజన్ స్థాయిలు త్వరగా సాధారణ స్థితికి వస్తాయి. మహమ్మారి సమయంలో, ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో లేనప్పుడు, ఈ ఔషధం చాలా మంది ప్రాణాలను కాపాడింది. దీన్ని ఇంట్లో ఉంచండి – ఇది ప్రాణాలను కాపాడుతుంది, ముఖ్యంగా వృద్ధులకు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి... -అదనపు కలెక్టర్ డి.వేణు...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 26. ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సి.లక్ష్మి తనకు వృద్ధాప్య



పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కి రాస్తూ, విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఎన్ టి పి సి నర్ర శాలపల్లి కి చెందిన ఎస్. ప్రవీణ్ రామగుండం ఎన్టిపిసి నిర్మాణంలో తమ భూములు పోయినందున నాన్న కి ఉద్యోగం ఇచ్చారని, తన తండ్రి కిడ్నీ ఫెయిల్యూర్ కారణంగా జులై 9,2024న మరణించారని, తనకు వారసత్వంగా ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నప్పటికీ ఇవ్వడం లేదని తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎన్.టీ.పి.సి, వారధి అధికారులకు రాస్తూ, విచారణ చేపట్టి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని అదుపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణం 10వ. వార్డు రంగంపల్లి ప్రాంతానికి చెందిన ప్రజలు నివాస గృహాల సముదాయం మధ్యలో నుండి జియో సెల్ టవర్ తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కి రాస్తూ, విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాలకుర్తి మండలం బిమ్లా నాయక్ తండాకు చెందిన బి.అంజి కుమార్ తమ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేని కారణంగా రెండు సంవత్సరాలుగా మూసివేసి ఉందని, దీనిని గ్రామ గ్రంథాలయం గా వినియోగించుకొనుటకు అనుమతించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ, పరిశీలించే చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా కొనసాగించాలి.....

కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకుడు నిమ్మరాజుల రవి....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 26.సోమవారం నిమ్మ రాజుల రవి ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ని కలిశారు. లింగాపూర్ గ్రామాన్ని మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేసి, గ్రామ పంచాయతీగా కొనసాగించాలని వినతి పత్రంలో కలెక్టర్ గారిని కోరారు. ప్రజావాణి సందర్భంగా వినతి పత్రం తీసుకున్న అడిషనల్ కలెక్టర్ వెంటనే అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి రాశారు కలెక్టర్ అరుణశ్రీ వినతిపత్రం తీసుకొని వారి సమస్యలను విని వెంటనే ప్రభుత్వానికి ఈ వినతి పత్రాన్ని పంపిస్తామని మీ సమస్యను పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని వారన్నారు. అనంతరం నిమ్మరాజుల రవి మీడియాతో మాట్లాడుతూ.. 30 సంవత్సరాల క్రితం 1000 ఎకరాల వ్యవసాయ భూములతో పాటు పాడి పంటలతో కళ కళలాడిన లింగాపూర్ గ్రామం తదనంతరం సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఓపెన్ కాస్ట్ కు భూములు అప్పజెప్పడం వల్ల ఉపాధి కోల్పోయి, వ్యవసాయం కోల్పోయి వలస కూలీలుగా లింగాపూర్ ప్రజలు మారారని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ఉపాధి హామీ పనులపై గ్రామ ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారని, ఇలాంటి తరుణంలో లింగాపూర్ గ్రామాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం బరువెక్కిన గుండెలపై గుదిబండ పడట్లేనని అన్నారు.టాక్సీలు అధిక పన్నుల రూపంలో ప్రజలపై భారం పడడమే కాకుండా ఉపాధి హామీ పని కోల్పోయి దిక్కు తోచని స్థితిలోకి వెళ్లారని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఎదరైతాయాని గత గత ప్రభుత్వం 2018 లో మున్సిపల్ లో విలీనం చేసినప్పటికీ ప్రజల అభీష్టం మేరకు మళ్ళీ గ్రామ పంచాయతీగా కొనసాగించిందని, కాబట్టి ఈ ప్రభుత్వం కూడా పునరాలోచించుకొని జీవోను రద్దు చేసి గ్రామపంచాయతీగా కొనసాగించాలని ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ కార్యక్రమం లో నిమ్మరాజుల రవి వెంట పల్లికొండ తిరుపతి, పిట్టల రాములు, పల్లికొండ శంకర్,కన్నం మోహన్,గుర్రం రాజలింగు, పల్లికొండ మల్లయ్య, ఆర్కుటి నంబయ్య, మెడి శంకర్, నిమ్మరాజుల రజిని, పల్లికొండ కవిత, గాజుల రమ, తనుగుల మంగ,పల్లికొండ మల్లమ్మ, వేముల విజయ, పల్లికొండ రాజమ్మ, ఎల్కాటూరి శ్రావణి, ఇరికిల్ల శ్రీలత, గుండు వనిత, పిట్టల కళావతి, పల్లె లక్ష్మి, ఆర్కుటి అంజలి, పులి శంకరమ్మ, కొక్కుల కనకలక్ష్మి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పిస్టల్ షూటింగ్ పోటీల్లో రాణించిన, పోలీస్ అధికారి కుమార్తె మేఘన.....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 26. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన పిస్టల్ షూటింగ్ పోటీల్లో రాణించి, కాంస్య పతకం సాధించిన ఏసీపీ సాదుల సారంగ పాణి కుమార్తె మేఘన సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ని మర్యాద పూర్వకంగా కలవగా, సీపీ ఘనంగా సత్కరించారు. వివరాల్లోకి వెళితే... టిజిపిఎ హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్న ఏసీపీ సారంగపాణి కుమార్తె గత కొన్ని సంవత్సరాలుగా పిస్టల్ షూటింగ్‌లో ఐ.ఎస్.ఎస్.ఎఫ్. జూనియర్ ప్రపంచ కప్ 2023, జర్మనీ, జట్టు బంగారు పతకం, ఆసియా ఛాంపియన్‌షిప్ 2023, దక్షిణ కొరియా, జట్టు వెండి పతకం, ఐ.ఎస్.ఎస్.ఎఫ్. ప్రపంచ ఛాంపియన్‌షిప్, దక్షిణ కొరియా 2023లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. 3 జాతీయ ఛాంపియన్‌షిప్ పతకాలు మరియు బహుళ తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పతకాలు: జూనియర్ వ్యక్తిగత కాంస్య, జూనియర్ సివిలియన్ కాంస్య, సీనియర్ జట్టు వెండి, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కాంస్య పతకం సాధించడం జరిగింది. విలువిద్యలో జాతీయ స్థాయి పోటీల్లో తన సత్తా చాట్టడం జరిగింది.. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ తన కార్యాలయములో సాదుల మేఘన ని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. తమ పిల్లలను క్రీడల్లో వున్న ఆసక్తి గమనించి వారిని ప్రోత్సహించాలని, ముఖ్యంగా నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు సైతం తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిమచడంతో పాటు క్రీడల్లో రాణించేందుకు పూర్తి సహకారం అందించడం సంతోషదాయకమని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## 32వ. డివిజన్లో ప్రజలతో పాటు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీని గెలిపించండి....

ఘనంగా జరిగిన సిపిఐ ఎల్బీనగర్ నాలుగో మహాసభ...-మార్కపురి సూర్య...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 26. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎల్బీనగర్ 32వ. డివిజన్ నాల్గవ మహాసభ ఎల్బీనగర్ ఆశాఖ కార్యదర్శి మార్కపురి సూర్య అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్, నగర కార్యదర్శి కే కనకరాజ్ హాజరై మాట్లాడుతూ "భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో 100 సంవత్సరాలు నిండిన ఏకైక పార్టీ అని తెలిపారు. 1925 డిసెంబర్ 26న. జన్మించిన కమ్యూనిస్టు పార్టీ ఆనాడు స్వతంత్ర పోరాటంలో తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో పెద్దన్న పాత్ర పోషించడంతోపాటు, అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించింది కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. 4000 మంది యువ కమ్యూనిస్టులను



కోల్పోయి పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఎలాంటి అధికారం లేకున్నా, గత వంద సంవత్సరాలుగా పేద ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. కార్మిక కర్షక మహిళా యువజన విద్యార్థి వర్గాలకు పోరాటమే మార్గం చూపిన కమ్యూనిజం అజరామరమని పేర్కొన్నారు. అలాగే కేంద్రంలో బిజెపి సర్కార్ నిర్ధాక్షణ్యంగా 2026 లోపు మావోయిజాన్ని ఏరిపారేస్తామని అమిత్ షా చేసిన ప్రసంగాన్ని పూర్తిగా ఖండించారు. భారత రాజ్యాంగంలో ప్రతి మనిషికి జీవించే హక్కు ఉంది తప్ప మనిషిని, మనిషి చంపే పద్ధతి ఎక్కడ లేదని, అంతేకాకుండా అతి క్రూరంగా భారతదేశ పౌరులను చంపి మతపరంగా భారతదేశాన్ని విడదీయాలని కుట్రలు చేసిన ఉగ్రవాదులతో సైతం చర్చ జరిపిన బిజెపి ప్రభుత్వానికి భారతదేశంలో ఉన్న భారత పౌరులైన మావోయిస్టులతో చర్చలకు ఎందుకు సుముఖంగా లేరని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే "ఆపరేషన్ కగర్" ను నిలిపివేసి మావోయిస్టు లతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మనుషులను చంపగలదేమో గాని, సిద్ధాంతాలను చంపలేదని హితబోధ చేశారు. కేంద్రంలో బిజెపి పాలన పరిస్థితి ఎట్లుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ గత పది ఏళ్ల పాలనలో ప్రజలకు జరిగిన ఇబ్బందులను సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ప్రజలు కాంగ్రెస్కు పట్టం కడితే కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైతున్నదని, తులం బంగారం గానీ, మహిళలకు 2500 గాని, 4000 రూపాయల పెన్షన్ గాని ఇప్పటివరకు అమలు చేయకపోవడాన్ని విమర్శిస్తూ, వెంటనే కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల కండగా 32వ డివిజన్లో ప్రజలతో పాటు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ డివిజన్ నుండి గెలిపించుకోవాలని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహాసభల ప్రారంభానికి ముందు ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాల ఆలపించారు. ఈ మహాసభలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదమ్మ, రేణిగుంట్ల ప్రీతం, శనిగరపు చంద్రశేఖర్, జీవుల లక్ష్మీనారాయణ, నక్క రాయమల్లు, తొగరిముండి పోతరాజు, నాగరాజు, సుద్దాల అనురాజ్, మార్కపురి సౌజన్య, మార్కపురి సరోజన, పిట్టల పుష్ప, ఆవాలమంగా, లక్ష్మీపతి, పైడిపల్లి రవి, 40 మంది డివిజన్ సిపిఐ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి కళాకారులు ఎజ్జ రాజయ్య, వై.లేనిన్, రాజు , జూల మోహన్ ,మొండి విప్లవ గేయాల ఆలపించారు.

క్షేత్రస్థాయిలో వాస్తవికతను పరిశీలించి సర్వే నివేదికను అందజేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ పట్టణ మున్సిపల్ పరిధిలోని సోమవారంమద్గుల్ చిట్టంపల్లి లోని డిపిఆర్సి భవనంలో 50 రోజుల పని దినాల్లో లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టానికి



అనుగుణంగా భూముల సర్వే నిమిత్తం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో వికారాబాద్ జిల్లాలో 151 మందికి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టంలో సర్వే నంబర్ల వారిగా సర్వేలు నిర్వహించి రైతుల ఇబ్బందిని తొలగించేందుకు లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా భూ సర్వే ప్రక్రియ కొనసాగించేందుకు సరైన శిక్షణను పొందాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ సమయంలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండేలా అవగాహన కల్పించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న సర్వేయర్లు భూభారతి చట్టంలోని భూ సర్వేలు నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలకు సంబంధించిన భూముల జోలికి వెళ్లకుండా, ప్రభుత్వ భూములను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణా సామాగ్రి కిట్లను కలెక్టర్ అందజేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, శిక్షణ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కేశవ్, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణికి హాజరయ్యే జిల్లా అధికారులు సమయపాలన పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మే 26 (జనం రిపోర్టర్) వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలసి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా అధికారులు సమయపాలన పాటిస్తూ తమ సిబ్బంది కూడా కార్యాలయ సమయానికి హాజరు అయ్యేవిధంగా మార్గదర్శకాలను సూచించాలన్నారు ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ, భూ సర్వే, పౌరసరఫరాలు, హౌసింగ్, పెన్షన్లు, గ్రామీణ, పోలీస్, పంచాయతీ రాజ్ కు సంబంధించి (125) అర్జీలు వచ్చాయి. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ..



పొన్నూరు మే 26 .జనం రిపోర్టర్: ప్రభుత్వ నిర్దేశించిన ఆదేశాల మేరకు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారిని వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలో చేర్పించేందుకు మండల స్థాయి ఐ ఈ ఆర్పి లు ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని ఐ ఈ (ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ ) జిల్లా కోఆర్డినేటర్ యన్. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం సాయి నగర్ లో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారిని గుర్తించి తల్లిదండ్రుల వద్ద వివరాలు సేకరించారు. ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ పై వారికి అవగాహన కల్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఆటిజం కలిగిన చిన్నారులకు మండల స్థాయిలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఏ ఎస్ ఓ టి .శేషగిరిరావు ,పొన్నూరు భవిత కేంద్రం ఐ ఈ ఆర్ పి ఉపాధ్యాయురాలు బి. విజయ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## కనువిందు చేసిన మయూరం...
## అందం.. చూసేందుకు రెండు కళ్లూ చాలవంతే...



అశ్వారావుపేట, ( జనం రిపోర్టర్ ): ప్రకృతి అందాలను తిలకించడం.. ప్రకృతి ప్రేమికులకు ఎంతో సంతోషాన్నిస్తుంది. అందులోనూ పక్షుల కిలకిల రావాలు మరింత ఆనందాన్ని కలిగిస్తాయి. అటువంటి వాటిలో మన జాతీయ పక్షి నెమలి (పీకాక్) ఒకటి. దాని అందాలను చూస్తే మైమరిచిపోవాల్సిందే. అటువంటి నెమలి.. కళ్లెదుట కనిపిస్తే..! అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట, రెడ్డిగూడెం గ్రామాల సమీపంలోగల మేడారం కాలనీలో సమ్మక్క-సారక్క ఆలయం ఉంది. అక్కడ ఇటీవల నెమలి కలియ తిరుగుతూ.. ఆలయ ప్రాంగణంలో నెమలి పింఛంతో అటుగా వెళుతున్న వారికి కనువిందు చేసింది. దీంతో ప్రకృతి ప్రేమికులు మయూరంను తమ ఫోన్లలో బంధించుకుంటున్నారు.సాయంత్రం వేళ ప్రకృతి ఎంతో రమణీయంగా ఉంటుంది. ఆ అద్భుత సమయంలో ప్రకృతి రమణీయతను ఆస్వాదిస్తూ నెమలి అ సమయంలో ప్రేమికుల మనసును దోచుకుంటున్నాయి. ఈ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరు వావ్ అంటున్నారు.



## మంచి చదువు చెప్తాం మీ పిల్లలను
## మా బడిలో చేర్పించండి- ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం..!!

### వికారాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశం..!!

### ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రేణుకాదేవి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మే 26 (జనం రిపోర్టర్ ) వికారాబాద్ పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు ఉన్నతమైన చదువులను అందించాలని వికారాబాద్ జిల్లా డీఈవో రేణుక దేవి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూమండల విద్యాధికారి బాబు సింగ్, కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అంగన్వాడీ టీచర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరేశంపదో తరగతిలో 538 మార్కులు సాధించిన విద్యార్థిని సన్మానించి నజరానా అందజేసిన ఉపాధ్యాయులువికారాబాద్ జిల్లా: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ బోధన అందించి ఉన్నతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తాము ముందుకు వెళ్తున్నామని వికారాబాద్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం తెలిపారు తమ పాఠశాలలో ఈ సంవత్సరం నలుగురు విద్యార్థులు 500 లకు పై చిలుకు మార్కులను సాధించారని మిగతా విద్యార్థులు కూడా 480 నుండి 500 వరకు మంచి మార్కులు సాధించారని తెలిపారు, ఈ మే నెలలోనే ప్రైవేట్ పాఠశాలల నుండి ముగ్గురు కొత్త విద్యార్థులు తమ పాఠశాలలో పదో తరగతిలో అడ్మిషన్లు పొందారని అన్నారుఈ సందర్భంగా డిఇఓ రేణుకాదేవి మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులను అందిస్తున్నామని అన్నారు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు, అంగన్వాడి నుండి ప్రాథమిక పాఠశాలకు అక్కడి నుండి ఉన్నత పాఠశాలకు విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయులుతల్లిదండ్రులు ఉమ్మడి బాధ్యతగా తీసుకుని ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేద్దామన్నారు.




## అమరచింత నుండి మరికల్ కు బస్సుల సంఖ్యను పెంచండి
### తెలంగాణా వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత నుంచి మరికల్ కు బస్సుల సంఖ్య పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం ఒకే ఒక్క బస్సు వనపర్తి డిపో నుంచి నడుస్తున్న దని.వేసవి సెలవులకు ముందు 2.బస్సులుతిరిగేవాని ప్రస్తుతం ఒకే బస్సురాను పోను ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిదంగా అమరచింత నుంచి గద్వాల్ కు రెండు ఆర్టిసి బస్సులు మాత్రమే ఉన్నాయని మహాలక్ష్మి పతకం వచ్చాక 80%మంది మహిళా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని దీనితో బస్సులసంఖ్య ను 2నుచి 4కు పెంచాలని డీమాండ్ చేశారు. ప్రతి మంగళవారం జమ్ములమ్మ జాతర ఉన్నందున బస్సు పుట్ పత్ లపై నిలబడి ఒక్కో బస్సులో 80నుంచి 100మంది ప్రయాణిస్తున్నారని దీనితో ఎప్పుడు ఏ ప్రమాదం సంభావిస్తుందో భయానక పరిస్థితి లో ప్రయాణిచాల్సి వస్తున్నాదని. గద్వాల్ డిపో అధికారులు వెంటనే బస్సులసంఖ్య ను పెంచి ప్రజల ప్రాణ లను కాపాడాలని కోరారు. అదేవిదంగా వనపర్తి నుంచి నేరుగా అమరచింత కు బస్సు లు నడపాలని విజ్ఞప్తి చేశారు. అమరచింత మండలం. మున్సిపాలిటీ అయినప్పటికీ. పల్లెలకు బస్సులు అరకొర గా ఉండడం వాళ్ళ ప్రజలు ప్రయాణలకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని కావున వనపర్తి. గద్వాల్ నారాయణ పేట డిపో అధికారులు స్పందించి బస్సుల సౌకర్యం పెంచాలని కోరారు.

## కోలిండియా వేజ్ బోర్డు మెంబర్ బి. జనక్ ప్రసాద్ పైన అనుచిత తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు....



రామగుండం:.జనం రిపోర్టర్:రామగుండం:మే 26. తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి కోలిండియా వేజ్ బోర్డు మెంబర్ బి.జనక్ ప్రసాద్ పైన అనుచిత తప్పుడు ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకుని పైన సోమవారం ఆర్జీవన్ జనక్ భవన్లో నాయకులు, కార్యకర్తలు ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. మల్లికార్జున్ ఇకపై జనప్రసాద్ పైన అనుచిత వాక్యాలు చేస్తే సాహించేది లేదని, ఖబర్దార్ అని హెచ్చరించడం జరిగింది. ఈ ప్రెస్ మీట్లో నాయకులుఆర్జి-1 వైస్ ప్రెసిడెంట్ కె. సదానందం, జనరల్ సెక్రెటరీ ఆర్జి రీజియన్ ట్రైసన్ శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం కృష్ణ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గంగ్ర దామోదర్ రావు, బ్రాంచ్ కార్యదర్శి గుండేటి శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి తాటికొండ అంజయ్య ,కేంద్ర కార్యదర్శి పుట్ట రమేష్, మీడియా ఇంచార్జికుసనపల్లి శంకర్ ,11 ఇంక్లైన్ ఫిట్ సెక్రెటరీ గాదే సంపత్,ఓసి 5 ఫిట్ సెక్రెటరీ ఎల్.ఆంజనేయులు, ఆరేపల్లి హరీష్, మెరుగు వెంకటేశ్వర్లు, మంతని మల్లయ్య, తిరుపతి గౌడ్, ఇస్సాంపల్లి కుమార్ కొండ శ్రీనివాస్, గంగాధర్ రావు అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు మీడియా సమావేశాన్ని విజయవంతం చేసిసారు.

## ప్రమాదకర మలుపుల వద్ద డివైడర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి



వనపర్తి జిల్లా ప్రతినిధి .జనం రిపోర్టర్:వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజానగరం కు వెళ్లే మలుపు వద్ద తాత్కాలిక ప్లాస్టిక్ డివైడర్లు ఏర్పాటు చేయాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాదారి భోజరాజు ఉపాధ్యక్షులు మద్దెల కరుణాకర్ విజ్ఞప్తి చేశారు. రాజానగరం కు వెళ్లే మలుపు వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు ఇటీవల చాలామంది ద్విచక్ర వాహనాల దారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు రాజనగరం చౌరస్తా మలుపు వద్ద అతి ప్రమాదకరంగా పరిస్థితులు ఉన్నాయని వెంటనే అక్కడ ప్లాస్టిక్ డివైడర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

## జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారిని సత్కరించిన విశాఖ జిల్లా రేషన్ డీలర్స్



.జనం రిపోర్టర్:ఈరోజు అనగా 26.05.2025 తేదీన పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో విశాఖ జిల్లా రేషన్ డీలర్స్ మర్యాదపూర్వకంగా కలిసి పుల మల వేసి శాలువా తో సత్కరించడం జరిగింది. ఇందులో భాగంగా వచ్చేనెల 1 తేదీ నుండి గతంలో మాదిరిగానే రేషన్ డిపోల వద్ద కార్డ్ హెూల్డర్స్ కు రేషన్ సరుకులు అందించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్



కళ్యాణ్ గారికి మరియు పెందుర్తి శాసనసభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన విశాఖ జిల్లా రేషన్ డీలర్స్ అధ్యక్షులు చిట్టి రాజుగారు, జిల్లా సెక్రెటరీ నాకేనా ప్రసాద్ గారు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సేలా శ్రీనివాసరావు గారు, సరగడం వెంకట్రావు గారు, చెరుకూరి వెంకట్రావు గారు, సత్యనారాయణ గారు, రాము మహిళా ఆర్గనైజేషన్ తనుజ గారు మొదలగు జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన రేషన్ డిపోల రేషన్ డీలర్స్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది





## కోలాహలంగా.... జాహ్నవి స్వరూప పుట్టిన రోజు వేడుకలు...

మడకశిర జనం రిపోర్టర్: మడకశిర మండలం లో గల వై బి గ్రామానికి చెందిన టీచర్ రంగనాథ్ మరియు శశి కుమార్తె జాహ్నవి స్వరూప పుట్టినరోజు వేడుకలు బంధుమిత్రులు మరియు స్నేహితుల మధ్య కోలాహలంగా జరిపినారు.. ప్రతి ఒక్కరూ స్వరూప ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి శ్రీరాములు చంద్రశేఖర్,సుశీల, రాజశేఖర్, నరసింహ మూర్తి, శ్రీనివాసులు పి టి. అక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అంకిత భావంతో పనిచేయాలి



**అధికారుల సమక్షంలో అర్జీదారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడిన జిల్లా కలెక్టర్**

**అర్జీలు పునరావృతం అయితే అధికారులదే బాధ్యత.**


**అర్జీలు వచ్చిన 24 గంటలలోపు విచారణ చేపట్టి పునరావృతం కాని విధంగా అధికారులు పరిష్కరించాలి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 237 విజ్ఞప్తులుజిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, మే 26 .జనం రిపోర్టర్:: ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారుల సమక్షంలో అర్జీదారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ముందుగా భీమిలి మండలం చిప్పాడ గ్రామం నకు చెందిన సరగడ అప్పయ్యమ్మ భర్త నరసయ్య రెడ్డి ఎల్ పి ఎం నెంబర్ 726 నకు సంబంధించి వెబ్ లాండ్ నందు 63/7 నకు బదులుగా 63/5 నమోదు చేశారని, దానిని సరి చేయుటకై తేదీ 12-5-2025న పిజిఆర్ఎస్ ద్వారా దరఖాస్తు చేయుట జరిగిందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు.... వెంటనే సదరు అర్జీదారుని సమస్య పై పూర్తి స్థాయిలో పరిష్కరించుటకు స్వయంగా పరిశీలించాలని భీమిలి మండల రెవెన్యూ అధికారిని ఫోన్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా పెందుర్తి మండలం, చింతగంట్ల గ్రామంలో సర్వేనెంబర్ 57/2 నందు 200 గజాలలో ఇల్లు నిర్మించుకొనుటకు పట్టా మరియు పర్మిషన్ కొరకై అర్జీ సమర్పించినట్లుగా జెర్రీపోతుల గ్రామంలో నివసిస్తున్న చీపురుపల్లి నర్సింగరావు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. దీనిపై పెందుర్తి మండల రెవెన్యూ అధికారిని జిల్లా కలెక్టర్ వివరణ కోరుతూ, ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా వెంటనే సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్వో ను ఆదేశించారు.అనందపురం మండలం మామిడి లోవ గ్రామం నందు సర్వేనెంబర్ 85/5 నందు గవర గీత పేరున తప్పుడు డాక్యుమెంట్లతో జరిగిన రిజిస్ట్రేషన్ ను క్యాన్సిల్ చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించవలసిందిగా జిల్లా రిజిస్టార్ ను కలెక్టర్ ఆదేశించారు.అధికారులతో సమీక్ష సమావేశం...ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ కు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖ, ల్యాండ్ సర్వే, అటవీ శాఖ, పోలీస్ మరియు జీవీఎంసీలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు జిల్లా అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లాలో రీ-ఓపెన్ అర్జీలు తరచుగా రావడం పట్ల అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు మండల కార్యాలయాలలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు వారి యొక్క అర్జీ వివరాలను తెలుసుకునేందుకు 1100 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి తమ ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవచ్చని, అదేవిధంగా ఏవైనా సందేహాలు ఉంటే అడగవచ్చని కలెక్టర్ తెలిపారు. 1100 కాల్ సెంటర్ ద్వారా కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చున్నారు.సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 237 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 94 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 21, జీవీఎంసీ సంబంధించి 64 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 58 వినతులు వచ్చాయి.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారుజిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, విశాఖపట్నం

## వందేమాతరం
## ఫౌండేషన్ లో పనిచేయుటకు వాలంటీర్స్ కావలెను

అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి.జనం రిపోర్టర్:వందేమాతరం ఫౌండేషన్ మరియు భారత్ ఆర్ట్స్ లెర్నింగ్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో వచ్చే విద్యా సంవత్సరానికి వందేమాతరం కార్యకర్తలుగా పనిచేయడానికి వాలంటీర్స్ కావాలని నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు. ఇంటర్ ఆపై అర్హత కలిగిన వారు చదువుతున్న విద్యార్థులు ఉద్యోగస్తులు కూడా దరఖాస్తు చేసుకోగలరు. ఏ జిల్లా వారు అయినా వారి జిల్లాలలో మండలాల్లో పట్టణాల్లో మీ గ్రామాల్లో పనిచేయుటకు దరఖాస్తు చేసుకోగలరు, దరఖాస్తు చేసుకున్నవారికి, భారత్ ఆర్ట్స్ లెర్నింగ్ అకాడమీ సంస్థ వారు ట్రైనింగ్ ఇచ్చి అర్హత సాధించిన వారిని ఎన్నుకోబడును. వివరాలకు సంప్రదించగలరు6300949477 ,9392187342 ,8179920338 ,9550413713

## రామగుండం కమీషనరేట్ అధికారుల ఫోటో, పేర్లతో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి మోసలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళు




రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 26. రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల ఫోటో, పేర్లతో ఫేక్ ఫేసుబుక్, వాట్సాప్, అకౌంట్ క్రియేట్ చేసి అందరి ఫ్రెండ్ రిక్వెస్ట్ లను అక్సెప్ట్ చేసి, వారిని డబ్బులు అడగడం, అధికారి ఫ్రెండ్, బంధువులు ఆర్మీ అధికారి ట్రాన్స్ఫర్ కావడం వలన ఇంటికి సంబందించిన సామాన్లు తక్కువ ధరకు అమ్మడం జరుగుతుంది అని, పుట్టినరోజు సందర్భంగా బహుమతులు పంపించే విధంగా చాట్ చేయడం, పోలీస్ అధికారి ప్రొఫైల్ ఫోటో చూసి వారే చాట్ చేస్తున్నారో అని నమ్మి మోసపోవద్దు అని ఎవరూ కూడా అకౌంట్‌కు డబ్బులు పంపొద్దని, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రకటించారు. సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ పేట్రేగిపోతున్నారు. కొంత కాలం క్రితం దీనికి సామాన్యులే బాధితులుగా ఉండేవారు, కానీ ఇప్పుడు ప్రముఖులు, పోలీస్ అధికారుల పేరుమీద నకిలీ అకౌంట్లను తెరిచి వారే మాట్లాడుతున్నట్టు అవతల వారిని నమ్మించి డబ్బు అవసరం ఉన్నట్టు, తక్కువ ధరలో ఫర్నిచర్, ఇతర సామాన్లు పొందవచ్చు అని నమ్మించి సొత్తు కాజేచేస్తున్నారు. పోలీస్ అధికారి స్వయంగా చాట్ చేస్తున్నారనే భావన ఎదుటివారిలో కల్పిస్తున్నారు. పోలీస్ అధికారులు ఎవ్వరు కూడా తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్ లను యాక్సెప్ట్ చేయడం, చాటింగ్ చేయడం జరగదు. ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని రామగుండం సీపీ ప్రజలను సూచించారు.

# నగర పాలక సంస్థ, గుంటూరు.



గుంటూరు(జనం రిపోర్టర్) :గుంటూరు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగ కార్మికులు సూపర్వైజర్లు లేదా ఇతర విధుల్లో ఉండడానికి వీలులేదని, వారు కేటాయించబడిన పారిశుధ్య పనుల్లోనే ఉండాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం జిటి రోడ్, కెవిపి కాలనీ రోడ్ ల్లోని పలు ప్రాంతాలల్లో



పర్యటించి, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ ప్రజారోగ్య కార్మికులుగా ఉన్న వారు పారిశుధ్య పనులు కాకుండా సూపర్వైజర్లు పేరుతో ఉంటున్నారని, వారిని తక్షణం పారిశుధ్య విధులు కేటాయించాలని ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. ఇక నుండి తమ క్షేత్ర స్థాయి పర్యటనలలో సూపర్వైజర్లను గుర్తిస్తే సంబందిత ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజారోగ్య కార్మికులు పారిశుధ్య విధులు మాత్రమే నిర్వహించాలని, శానిటేషన్ కార్యదర్శులు తమ పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. ప్రజల ఇళ్ళ దగ్గర నుండి నూరు శాతం వ్యర్ధాలు సేకరిస్తే రోడ్ల మీద చెత్త పడదని, అందుకు తగిన విధంగా అన్ని విధాల సపోర్ట్ చేస్తున్నా క్షేత్ర స్థాయి సిబ్బంది అలసత్వం వలన మెరుగైన పారిశుధ్య పనులు జరగడం లేదన్నారు. కెవిపి కాలనీ మెయిన్ రోడ్ గోతులతో నిండి ఉందని, రోడ్ నిర్మాణంకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు. కార్యక్రమంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, డిఈఈ మధుసూదన్, బయాలజిస్ట్ రామారావు, ఎస్ఎస్ రాజేష్, సచివాలయ ఏఈ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేశ్వరి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుంటూరు పట్టణ అభివృద్ధి గురించి.



గుంటూరు(జనం రిపోర్టర్) :గుంటూరు నగరంలో సుమారు 41 కోట్ల రూపాయలతో పలు డివిజన్లలో అభివృద్ధి పనులను నిర్వహించుటకు స్థాయిసంఘం ఆమోదం తెలిపిందని అధ్యక్షులు మరియు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు తెలిపారు. సోమవారం స్థాయి సంఘం అధ్యక్షుల వారి ఛాంబర్ (మేయర్ ఛాంబర్) లో నగర కమీషనర్ పులి శ్రీనివాసులు గారితో కలిసి నగర పాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు.సమావేశంలో నగరంలోని ఆయా డివిజన్లకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు మరియు నగర పాలక సంస్థ అధికారులు ప్రతిపాదించిన 117 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయి సంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ



విభాగాధిపతులతో విపులంగా చర్చించి ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా స్థాయి సంఘ అధ్యక్షులు మరియు మేయర్ మాట్లాడుతూ, వార్డుల వారీగా జరిగే అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ ప్రకారం స్తానిక కార్పొరేటర్లకు ముందస్తు సమాచారం అందించి ఆహ్వానించాలన్నారు. గుంటూరు నగరంలో కుల మత పార్టీలకతీతంగా ప్రధానంగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా నగరంలోని శివారు ప్రాంతాలలో అభివృద్ధి పనులు నిర్వహించుటకు శంకుస్థాపనలు చేస్తున్నామని, అంతేకాక ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నతాధికారుల పరిశీలనలో గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ల వారీగా ప్రాధాన్యత క్రమంలో సి.సి రోడ్లు, డ్రైన్లు మరియు కల్వర్టుల నిర్మాణాలకు ఆమోదం తెలిపామన్నారు. విలీన గ్రామాల్లో కూడా నూతనంగా సిసి డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు ప్రత్యేక ఆమోదం తెలిపామన్నారు. సదరు సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వర రావు, నూకవరపు బాలాజీ, దాసరి లక్ష్మి దుర్గ, ముప్పవరపు భారతి, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో అపార జ్ఞానం
# స్వాతంత్రోద్యమంలో గ్రంథాలయోద్యమం కీలక భూమిక పోషించింది...



గ్రంథాలయాలు పోటీ పరీక్షార్థులకు ఊతం ఇస్తాయి...
విజ్ఞాన భాండాగారం.. మన సమత గ్రంథాలయం...

రామగుండం:.జనం రిపోర్టర్:రామగుండం: మే 26. స్వాతంత్రోద్య మంలో గ్రంథాలయోద్యమం కీలక భూమిక పోషించింది. విజ్ఞాన బాండాగారాలుగా నేటికీ గ్రంథాలయాలు ప్రజల మన్ననలు పొందుతున్నా యి. అయితే పౌర గ్రంథాలయాలను సమస్యలు వెంటాడుతున్నాయి. వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్న తరుణంలో గ్రంథాలయాలను పాఠకులు ఆదరించడం లేదు. విజ్ఞానాన్ని పంచే గ్రంథాలయాల పట్ల పాలకుల్లో, పాఠకుల్లో ఆదరణ కొరవడింది. ప్రజాస్వామ్య వ్యవస్థతో పాటు సార్వజనీక విద్యకు మూల స్తంభంగా పేర్కొనే గ్రంథాలయ వ్యవస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్రంలో గ్రంథాలయ వ్యవస్థకు పూర్వవైభవం లభిస్తుందని మేధావులు, విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేసి నా ఆ దిశగా చర్యలు కొరవడ్డాయి. జాతీయ గ్రంథాలయోద్యమం దేశానికి స్వాతంత్ర్య సాధనలో తన భూమిక పోషించింది. స్వాతంత్రోద్యమం, సహకారోద్యమం, స్వదేశీ ఉద్యమం, వయోజన విద్య తదితర ప్రచారోద్యమాలకు గ్రంథాలయోద్యమం పునాదులు వేసింది. గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, ఆళ్వారుస్వామి, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, అయ్యంకి వెంకటరమణయ్య, అడుసుమిల్లి శ్రీనివాసరావు వంటి మహానుభావులు గ్రంథాలయాల ఆవశ్యకతపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యపరిచారు.

### గ్రంథాలయాలు పోటీ పరీక్షార్థులకు ఊతం ఇస్తాయి

విజ్ఞానం, వికాసాలను పెంచడంలో గ్రంథాలయాలు కీలక భూమిక పోషిస్తాయి. చదువుకున్న ప్రతీ వ్యక్తి రోజూ కొంత సమయం పుస్తక పఠనం చేస్తే ప్రయోజనం తప్పక కలుగుతుంది. ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకొని జీవన విధానాన్ని మెరుగు పర్చుకోవడానికి ఇది దోహదపడుతుంది. విద్య, ఉద్యోగ పోటీ పరీక్షల్లోనూ విద్యార్థులు, ఉద్యోగార్థులు సత్తా చాటేందుకు గ్రంథాలయాలు ఉపయోగపడుతున్నాయి. పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు గ్రంథాలయాల్లో లభిస్తాయి. చారిత్రక అంశాలు, వర్తమానాంశాలు, ఇతర అన్ని రంగాల సమగ్ర సమాచారం కావాలంటే గ్రంథాలయాల పుస్తకాల్లో లభ్యమవుతుంది.

### విజ్ఞాన భాండాగారం.. మన సమత గ్రంథాలయం

పెద్దపల్లి జిల్లాలోని రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీ లోని మన ఈ సమతా గ్రంథాలయంలో వార్తా పత్రికలతోపాటు, వివిధ రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు, చిన్నారులు, వృద్ధులు, మహిళలకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచాము. అలాగే పరిశోధనలకు సమాచారం లభించే రెఫరెన్స్ గ్రంథాలు కూడా గ్రంథాలయాల్లో ఉంటాయి. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ భాషల దినపత్రికలు, వివిధ వార, పక్ష, మాస పత్రికలు పాఠకులకు అందుబాటులో ఉండేలా చర్యలు చూస్తున్నాం. ప్రధానంగా చారిత్రక, భౌగోళిక, రాజకీయ, సామాజిక, విజ్ఞాన, వైద్య, ఆరోగ్య, సాంస్కృతిక, సాహిత్య కళారంగాల వివరాలతో కూడిన పుస్తకాలు సమత గ్రంథాలయంలో ఉన్నాయి. తెలంగాణ, భారతదేశ, ప్రపంచ చరిత్ర, స్వాతంత్ర్యోద్యమం, ప్రపంచ యుద్ధాలు, సామాజిక, రాజకీయ ఉద్యమాలు, భారత రాజ్యాంగం, ఆర్థిక వ్యవస్థ, దేశ నేతలు, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు, శాస్త్రీయ ఆవిష్కరణలు, క్రీడలు, ప్రాచీన, ఆధునిక సాహిత్యం, రచయితలు, కవులు, కళాకారులు, సాహిత్యకారులు, వైద్యం, ఆరోగ్యం, ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషా నిఘంటువులు, మనోవైజ్ఞానిక, వ్యక్తిత్వ వికాసం పెంపొందించే పుస్తకాలు, అధ్యాత్మిక పుస్తకాలు.. ఇలా అన్ని రకా ల పుస్తకాలు మన దగ్గర లభిస్తాయి. ప్రసిద్ధ క్షేత్రాలు, పర్యాటక స్థలాలు, చట్టాలపై అవగాహన కల్పించే పుస్తకాలూ ఉన్నాయి. రోజూ పుస్తక పఠనంతో విద్యార్థుల్లో విజ్ఞాన, ప్రతిభా పాటవాలు పెరుగుతా యి. పద సంపద, విషయ పరిజ్ఞానం, భాషపై పట్టు ఒనగూరుతాయి. వర్తమాన రాజకీయాంశాలు, జాతీయ, అంతర్జాతీయ అంశాలను తెలుసుకునేందుకు దినపత్రికలు, పోటీ పరీక్షల మ్యాగజైన్లు, జర్నల్లు లైబరీలో ఉన్నాయి. ఇంగ్లిష్ దినపత్రికల అధ్యయనం వల్ల భాషా పరిజ్ఞానం పెరుగుతుంది. విలువైన పుస్తకాలు కొనుగోలు చేసే ఆర్థికస్థితి లేని విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయి కనుక విద్యార్థిని విద్యార్థులు యువకులు మన ఈ సమత గ్రంథాలయాన్ని సద్వినియోగపరుచుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాము. దుర్గం ప్రమీల నగేష్, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు,సెల్: 9494333899.

# సహకార సంఘాల ద్వారా
# 3 వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం .....

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు...**



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 26. 3 వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను మహిళా సంఘాలు, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా, రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంథని మండలం గుంజ పడుగు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ లో 2.90 కోట్ల నిధులతో పీఏం కుసుమ్ కార్యక్రమం క్రింద చేపట్టనున్న సోలార్ ప్రాజెక్టు మంజూరి పత్రాలను రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కే. రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం కుసుమ్ పథకాన్ని రైతులకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అనుకూలంగా ఉండేలా రాష్ట్రంలోనే మొదటిసారిగా, మన జిల్లాలో 4 చోట్ల సోలార్ ప్రాజెక్టు మంజూరు చేసుకున్నామని , దీనికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పిఏసిఎస్ మంథని, పిఏసిఎస్ అప్పన్నపేట, పిఏసిఎస్ కాల్వ శ్రీరాంపూర్, పిఏసిఎస్ ధర్మారం, పిఏసిఎస్ చొప్పదండి పరిధిలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం కరీంనగర్ సహకార బ్యాంకు నుంచి 3 కోట్ల రూపాయల రుణం మంజూరు చేసినందుకు సంబంధిత అధికారులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం వ్యవసాయ సహకార సంఘాలకు సోలార్ ప్రాజెక్టు ద్వారా 50 లక్షల రూపాయల ఆదాయం వస్తుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్న ప్యాక్స్ ద్వారా సంవత్సరానికి 7300 కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా పెట్రోల్ పంప్, రైస్ మిల్ వంటి వివిధ వాణి వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు కృషి జరుగుతోందని అన్నారు.జిల్లాలో ఉన్న 131 పిఏసిఎస్ లలో కూడా పీఎం కుసుమ్ క్రింద సోలార్ ప్రాజెక్టు విస్తరించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాలను తీరుస్తూ మహిళా సంఘాలు, వ్యవసాయ సహకార సంఘాలకు ఆదాయ వనరులు సృష్టిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని రైతులకు, పరిశ్రమలకు గృహ వినియోగదారులకు ఇబ్బంది రావద్దని ప్రజా ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తీసుకొని వచ్చిందని, 3 వేల మెగావాట్ల ఉత్పత్తి మహిళా సంఘాలు, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. రైతు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 2 లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, ఆధునిక పరికరాల సబ్సిడీ, సన్న వడ్లకు బోనస్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రైతులందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని అన్నారు. విద్యుత్ వినియోగం పెరిగినప్పటికీ ఎక్కడ కూడా కోతలు విధించడం లేదని, 200 యూనిట్ల వరకు ఉచితంగా పేదలకు సరఫరా చేస్తున్నామని జిల్లాలో సహకార సంఘాల తో పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కు కలెక్టర్ అధ్యక్షతన కృషి చేయాలని మంత్రి సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పీఎం కుసుమ్ క్రింద ప్రతి మండలంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చే కూడా సోలార్ ప్రాజెక్టు పెట్టించాలని నిర్ణయించి ముందుగా గుంజపడుగు, అప్పన్నపేట, ధర్మారం కాల్వ శ్రీరాంపూర్ 4 ప్యాక్స్ ఎంపిక చేసి అవసరమైన భూమి గుర్తించి మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఎన్.పి.డి.సి.ఎల్ తో చర్చించి ప్రాజెక్టు ఆమోదింప చేశామని, నాబార్డు వారు కూడా అతి తక్కువ ఒక్క శాతం వడ్డీతో రుణాలు మంజూరు చేశారని, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి సంవత్సరం కనీసం 50 నుంచి 70 లక్షల వరకు ఆదాయం వస్తుందని , ప్యాక్స్ వద్ద నిధులు అందుబాటులో ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు
## ప్రభుత్వ ఆసుపత్రిలో సజావుగా సేవలు అందాలి...
## మంథని ఆసుపత్రి
## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మే 26. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సజావుగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం మంథని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు సజావుగా వైద్య సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు సుమారు 250 మంది ఔట్ పేషంట్ సేవలు అందుతున్నాయని తెలుసుకున్న కలెక్టర్ ఓపి సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని వైద్య అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులను రాయాలని , అవసరమైన మందుల స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో వైద్యులు సకాలంలో అందుబాటులో ఉంటూ, ప్రజలకు ఆటంకం లేకుండా మంచి వైద్య సేవలను అందించాలని అన్నారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి



సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ బయోమెట్రిక్
## తప్పనిసరిగా అప్ డేట్ చేసుకోవాలి.....

**జూన్ నెలలో జిల్లా కలెక్టరేట్ నందు ఆధార్ వివరాల అప్ డేట్ కోసం మెగా క్యాంప్...**

**జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...**




రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మే ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జూన్ 3వ.సోమవారం నాడు ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసుకునేందుకు మెగా క్యాంప్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి, తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం స్కూల్స్ స్టార్ట్ చేశాక క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని వివిధ




అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్రా, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఈడిఎం కవిత , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా ఎంపిక చేసాం...

## ఓటమి భరించలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్న రసమయి..



శంకరపట్నం జనం రిపోర్టర్ మే 26:పదేళ్లు మానకొండూరు ఎమ్మెల్యేగా పనిచేసిన రసమయి బాలకిషన్ ఎన్నికల్లో ఓడిపోయాను అన్న బాధ దిగమింగలేక కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని శంకరపట్నం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు . శంకరపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు అమావాస్యకు పౌర్ణమికి నియోజక వర్గానికి వస్తున్న రసమయికి గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి ఏం తెలుస్తుందని విమర్శించారు. ట్రాక్టర్లు , హార్వెస్టర్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తామని బిఆర్ ఎస్ నాయకులు కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. మీరు చేసిన కమిషన్ల దందాను ఆధారలతో సహా కేశవపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని, బహిరంగ చర్చకు రావాలని రసమయి బాలకిషన్ కు సవాల్ విసిరారు. ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామని ఎక్కడైనా కాంగ్రెస్ కార్యకర్తలు రూపాయి తీసుకున్నట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తామన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉన్న రసమయి బాలకిషన్ అభివృద్ధి పనుల చేయక కోట్ల రూపాయల నిధులు రద్దయ్యాని విమర్శించారు . బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో సర్పంచుల బిల్లులు రాకుండా ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు . గత ప్రభుత్వంలో చేసిన సర్పంచుల బకాయిలను 2 రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 122 కోట్లు విడుదల చేశారని పేర్కొన్నారు. ఏడాదిన్నర కాలంలో శంకరపట్నం మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలతో 4 కోట్ల 50 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మించామని చెప్పారు. అభివృద్ధి పేరు మీద భూములమ్మి టిఆర్ఎస్ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీలో ముసలం పుట్టిందని ఆ పార్టీ మూడు ముక్కలు కావడం ఖాయమని జ్యోష్యం చెప్పారు . కాలేశ్వరం ప్రాజెక్టుపై విచారణ పూర్తయిందని ప్రజలు నేరుగా క్యాంప్ ఆఫీస్ వెళ్ళి కలిసి సమస్యలు ఎమ్మెల్యే కు చెప్పకుంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల అఫిడవిట్లో ఆస్తులు వివరాలు ఏం ఇచ్చావు ఎమ్మెల్యే కాకముందు ఉన్న ఆస్తి ఎమ్మెల్యే అయ్యాక ఆస్తి ఫామ్ హౌస్ లు లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. అవినీతి అక్రమాలపై త్వరలో నిజాలు బయటికి తీస్తామని స్పష్టం చేశారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బసవయ్య మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కోరేం రాజిరెడ్డి,బండారి తిరుపతి , షారుక్,ఇసాముద్దీన్, దుర్గం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం సిద్ధాపూర్ లో అమాలి యూనియన్ కమిటీ ఎన్నిక

## సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్




హసన్ పర్తి మండలం జనం రిపోర్టర్ మే 26: హనుమకొండ జిల్లా హసన్ ప ర్తి మండలం లోని గ్రామం సిద్ధాపూర్ లో ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో హమాలి మరో యూనియన్ కమిటీ ఎన్నిక అయింది ఈ కమిటీకి ముఖ్యఅతిథిగా సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ హాజరై ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికుల సమస్యలను పాలకులుపట్టించుకోవడంలేదని ఆయన అన్నారు హమాలీలు పనిచేసే ఎగుమతి దిగుమతుల సందర్భంగా ప్రభుత్వానికి కొన్ని కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న వీరి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ నయా పైసా ఖర్చు చేయడం లేదని ఆయన అన్నారు. ఇందిరమ్మ పథకం కింద వీరికి మొదటి ప్రాధాన్యత ఇందిరమ్మ ఇండ్లు గాని ఇళ్ల స్థలాలు గాని ఇవ్వాలని ఆయన అన్నారు. 50 సంవత్సరాల వయసు పైబడిన వారికి తొమ్మిది వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలీలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పుల్లఅశోక్ పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలోనూతన కమిటీని ఎన్నుకోవడంజరిగింది అధ్యక్షులుగా చీకటి శంకర్, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా బొక్క రమేష్,కార్యదర్శిగా బోళ్ల గణపతి, మేకల మహేందర్, గుమ్మడి వీరస్వామి, చీకటి రవి, బోళ్ల కిరణ్, బోళ్ల వినోద, తప్పేట్ల కుమారస్వామి, బొక్క బాబు, జట్టి రమేష్, జడ్పీ వేణు, శ్రీనివాస్,తగరం రాజు, ఏకగ్రీవ ఎన్నికయ్యారు

## ప్రమాదం అంచున తుంగభద్ర డ్రెయిన్..



పొన్నూరు మే 26 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తాళ్లపాలెం, కట్టెంపూడి ,ఆలూరు , ఆరెమండ ,దండమూడి గ్రామాల పరిధిలో నీ ప్రధాన తుంగభద్ర డ్రెయిన్ ప్రమాద భరితంగా మారింది. ఇటీవల వర్షాలకు కాలువ లో నీటి ప్రవాహం పెరిగిపోవటమే కాకుండా కాలువ లో గుర్రపు డెక్క ఉధృతంగా మొలిచి నీరు పారుదలకు ఆటంకంగా మారింది. మరిన్ని రోజులు వర్షాలు కురిస్తే తుంగభద్ర కాలువ కట్టలు బలహీనపడి వరద ముంపుకు గురై గ్రామాల్లోకి వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. కాలువలు గుర్రపు డెక్క రెండు కిలోమీటర్ల పరిధిలో పెరిగింది. వర్షాలు ఉధృతం అయితే కాలువ కట్ట తెగిపోయి గ్రామాల్లోకి నీరు ప్రవహించి ముంపుకు గురవుతామని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత డ్రైనేజీ అధికారులు త్వరగా చర్యలు చేపట్టి గుర్రపు డెక్కను తొలగించాలని కోరుతున్నారు. గతంలో ఆరెమండ శివారులో తుంగభద్ర కాలువ నీటి ప్రవాహం లేక కట్టతెగి సాగు పంటలు మునిగి రైతుల నష్టపోవటం జరిగింది.

## పేరుకే చలివేంద్రం రోజుకు

## రెండు క్యాన్లు మాత్రమే ప్రజాసేవకు విరుద్ధంగా మారింది



హసన్ పర్తి మండలం మే 26 జనం రిపోర్టర్: హసన్ పర్తి 66వ డివిజన్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం పరిస్థితి చూస్తే నిజంగా బాధాకరం విచారకరం.నీళ్లు లేని చలివేంద్రం,రోజుకు కేవలం రెండు క్యాన్లకే పరిమితం అని చెప్పడమేంటి ఇది ప్రజలకు ఎండాకాలంలో ప్రయాణికులకు దాహం తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రం నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఇలాంటి చలివేంద్రం మంచినీళ్లు పెట్టక ఇలా ఖాళీగా దర్శనమీయడం బాధాకరం ఈ చలివేంద్రం ప్రజలకు ఉపశమనం కలిగించడానికి పెట్టిన చలివేంద్రమా లేక పేరుకే ఏర్పాటు చేసిన చలివేంద్రంమా అసలు వరంగల్ జి డబుల్ ఎంసీ పరిధిలో మొత్తం ఎన్ని చలివేంద్రాలు ఉన్నాయి వాటి పరిస్థితి కూడా ఇంతేనా నిర్వహణకు ఎలాంటి నియమాలు ఉన్నాయి వాటర్ సూపర్వైజర్ ను అడిగితే రోజుకు రెండు క్యాన్లు మాత్రమే అంటున్నాడు, కాంట్రాక్టర్ ఎవరు అని అడిగితే తెలీదు అంటున్నాడు.ఇది ప్రజా సేవకే విరుద్ధంగా ఉంది.భారతీయ జనతా యువమోర్చా హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్ నుంచి జి డబ్ల్యు ఎంసి అధికారులకు ప్రశ్న ప్రజా సొమ్ముతో ఏర్పాటైన ఈ చలివేంద్రాలు ఎందుకు ప్రజలకు సరిగ్గా ఉపయోగపడటం లేదు బాధ్యత ఏది దీనిని వెంటనే పరిష్కరించాలి ఆయన అధికారులకు తెలియజేశారు



## తలసరి ఆదాయం రెట్టింపైతే ఆకలి చావులు

# , రైతుల ఆత్మహత్యలు ఎందుకు ఆపలేదు

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :దేశ సంపద కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీల వద్దే కేంద్రీకృతంయుద్ధోన్మాదులు, మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరంసిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి అన్నాను ఘనంగా ప్రారంభమైన సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలుహసన్ పర్తి గడిచిన పదేళ్ళలో దేశంలో తలసరి ఆదాయం రెట్టింపు అయితే ఆకలి చావులను, రైతుల ఆత్మహత్యలను ఎందుకు ఆపలేక పోయారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం సిపిఐ హనుమకొండ జిల్లా ద్వితీయ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి.బహిరంగ సభ ముందు డాక్టర్ సోమేశ్వర్ హాస్పిటల్ నుండి హై స్కూల్ వరకు సిపిఐ భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అద్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరై చాడ వెంకట్ రెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత తలసరి ఆదాయం రెట్టింపు అయితే ప్రజల కొనుగోలు శక్తి ఎందుకు పెరగలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎందుకు రాలేదని, రైతుల పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఎందుకు కల్పించబడలేదని ప్రశ్నించారు. మోదీ పాలనలో




సంపద అంతా కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీల వద్దే కేంద్రీకృతం అయిందని, అందుకే పేదల బతుకులు మారలేదని అన్నారు. మోదీ అధికారంలోకి రాక ముందు కేవలం 50 లక్షల కోట్లు ఉన్న అప్పు నేడు 160 లక్షల కోట్లకు పెరిగిందని అన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదరికం, నిరుద్యోగం రెట్టింపు అయ్యాయని, ఇండ్లు లేని నిరుపేదలు పెరిగి పోయారని చెప్పారు. మోదీ దృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండడంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని అన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించిన బిజెపి యుద్దోన్మాదానికి తెరలేపిందని, మతోన్మాదులు, యుద్దోన్మాదులతో దేశానికి ప్రమాదకరం అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం, భూస్వామ్యం, ఫాసిజం రాజ్యమేలుతున్నదని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో 16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని దానికి కేవలం 119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక సాంఘిక రాజకీయ ఉద్యోగ కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్ లో విప్లవ కారులను ఎన్ కౌంటర్ ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు. దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమ జీవుల పార్టీ సిపిఐ అన్నారు. దశాబ్దాలుగా ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటాలను సిపిఐ నిర్వహించిందని చెప్పారు. జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ ప్రజా పోరాటాలుసిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుజిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ రాజీలేని ప్రజాపోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కేంద్రం విఫలం అయిందన్నారు. రెండు సంవత్సరాల క్రితం కాజీపేటలో ప్రధాని మోడీ శంఖుస్థాపన చేసిన కోచ్ ఫ్యాక్టరీ కి నేటివరకు అనుమతి ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల సందర్భంగా హామీలను అమలు చేయడంలో పాలక పార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని, దేశాన్ని కార్పొరేట్ లకు తాకట్టు పెట్టి దివాళా తీయించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై మోడీ ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ అని, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేసారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా అర్హులైన పేదలకు అందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్నా దేవాదుల ప్రాజెక్టును పూర్తిగా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎన్నో ఏళ్లుగా గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు గుడిసె వాసులకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, నిలువనీడలేని పేదలకు ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నడిపింది సిపిఐ అని, జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.ఘనంగా ప్రారంభమైన సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలుఎర్రజెండాలతో ఎరుపెక్కిన హసన్ పర్తిరెండు రోజుల పాటు జరుగనున్న సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలు సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎర్ర జెండాలు, బ్యానర్లతో, పురుషులు ఎర్ర చొక్కాలు, మహిళలు ఎర్ర చీరలు దరించి ప్రదర్శనలో పాల్గొనడంతో హసన్ పర్తి ఎరుపెక్కింది. స్థానిక సోమశేఖర హాస్పిటల్ నుండి హైస్కూల్ వరకు ప్రదర్శన కొనసాగింది. అనంతరం హైస్కూల్ లో జరిగిన బహిరంగ సభలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేదునూరి రాజమౌళి, నేదునూరి జ్యోతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, నద్దునూరి అశోక్ స్టాలిన్, సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, డాక్టర్ మార్క శంకర్ నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, నకిర్త ఓదెలు, బాషబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, ఎదునూరి వెంకట్రాజం, బత్తిని సదానందం, కొట్టెపాక రవి, హసన్ పర్తి మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా ఆద్వర్యంలో కళాకారులు పాటలు పాడి ఉత్తేజ పరిచారు.

## మేము సైతం "నీలం" కోసం సామాజిక న్యాయం

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న నేతకు మద్దతుగా కదులుతున్న యువత...

### రాష్ట్ర వ్యాప్తంగా నీలం మధు కు లిమద్దతుగా సోషల్ మీడియా టీం లుప్రతి జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామాల వారిగా కమిటీలు

### సోమవారం చిట్కుల్ క్యాంపు లికార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కామారెడ్డి, సూర్యాపేట, లిసిద్దిపేట జిల్లాల టీంలు భినందించిన నీలం మధు





జనం రిపోర్టర్ మే 26:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాటలో పయనిస్తున్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధుకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా యువత మేము సైతం నీలం కు తోడుగా అంటూ ముందుకు వచ్చింది.సామాజిక న్యాయం, బహుజనుల ఐక్యత కోసం పోరాటం చేస్తున్న నీలం మధుకు తాము తోడుంటామని 33 జిల్లాల యువకులు కదిలారు. కాంగ్రెస్ పార్టీ మరియు నీలం మధు సేవలను విస్తృతంగా ప్రజా క్షేత్రంలో కి తీసుకుని వెళ్లేందుకు యువకులు స్వచ్ఛందంగా సన్నద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలతో పాటు 119 నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారిగా సోషల్ మీడియా టీం లు ఏర్పాటు చేస్తున్నారు.ఇప్పటికే 21 జిల్లాలలో నీలం మధు అభిమానులు జిల్లా సోషల్ మీడియా కమిటీలు ఏర్పాటు చేయగా సోమవారం మూడు జిల్లాలు సిద్దిపేట, సూర్యాపేట, కామారెడ్డిలకు చెందిన యువత నీలం మధును మర్యాదపూర్వకంగా కలిశారు.బీసీల రిజర్వేషన్లతో పాటు ఎస్ సీ వర్గీకరణ కలను సాకారం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాటలో నీలం మధు నడుస్తూ సామాజిక న్యాయం సాధించే దిశగా చేస్తున్న పోరాటాన్ని యువత స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వానికి,నీలం మధు కి మద్దతు గా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రచారాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. తన మీద ప్రేమ అభిమానలతో రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా టీం లు ఏర్పాటు చేస్తున్నందుకు నీలం మధు వారిని అభినందించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణలో పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ సేవ కార్యక్రమాలలో సైతం మీరంతా పాలుపంచుకోవాలని కోరారు. ఎల్లప్పుడూ తన సంపూర్ణ మద్దతు మీకు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేష్, రంజిత్, అశోక్ ముదిరాజ్, సిద్దిపేట శేఖర్, సూర్యాపేట కరుణాకర్, కామారెడ్డి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

## హసన్ పర్తిలో శ్రీబీరన్న కామరాతి మహోత్సవాలు





హసన్ పర్తి మండలం జనం రిపోర్టర్ మే 26:ఈరోజు హసన్ పర్తిలో శ్రీ బీరన్న కామ రాతి కళ్యాణ మహోత్సవంలో భాగంగా నాల్గవ రోజు కురుమ-గొల్ల లగ్న బోనాలు కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ శాసనసభ్యులు మర్తినేని ధర్మారావు హాజరై అనంతరం శ్రీ బీరన్న దేవాలయాన్ని సందర్శించి వారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్,రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్,మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి,హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి కోయడ రాజు, కార్యదర్శి దాది మధుసూదన్,సీనియర్ నాయకులు చేకిలం రాజేశ్వరరావు, దాడి రాజు, వేల్పుల మహేందర్, మారం కుమార్, మారం రాజేష్, శీలం బిక్షపతి, మారం శ్రీకాంత్, ప్రశాంత్,యాదవ,కురుమ సభ్యులు గ్రామ ప్రజలు, భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద డాక్టర్ జెకె సిటీ,

## చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్రికెట్ టోర్నమెంట్స్ కి అందజేసిన నగదు.



ఎటపాక జనం రిపోర్టర్ మే 26:జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టుచీర గ్రామం లో గత నెల 26-04-2025నాడు మొదలయినా క్రికెట్ టోర్నమెంట్, ఈ రోజు అనగా 26-05-2025నా ఫైనల్ మ్యాచ్ నారాయణరావు పేట %జం% బండారిగూడెం మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో విన్నర్ గా నారాయణరావు పేట నిలవగా, రన్నర్ప్ గా బండారిగూడెం నిలిచింది. ఈ టోర్నమెంట్ కి జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి విన్నర్ టీం కి 25వేల రూపాయలు రన్నర్ టీం కి 15000 చారిటబుల్ ట్రస్ట్ నుంచి అందించడం జరిగింది ఈ టోర్నమెంట్ లో మొత్తం 48 టీమ్స్ పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ పెద్దలు కణితి మధు, ఉండీటి రమేష్, పెనుబల్లి సీతయ్య, తెల్లం సత్యం, తెల్లం శ్రీను. వాసంశెట్టి రామకృష్ణ, బాదావత్ స్వామి శ్రీను, టోర్నీ మేనేజ్మెంట్ సభ్యులు వాసం రాము, కుర్సం ముత్తయ్య, ధర్మయ్య, బుద్ధులు నాగేష్ , జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులు క్రీడాకారులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నిరుపేదల ఆత్మస్థైర్యం ఇందిరమ్మ ఇల్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి,జనం రిపోర్టర్ మే 26:పేదవాడి చిరకాల స్వప్నం స్వంత ఇళ్ళు.అలాంటి సొంతి%శీ%టి కళను నెరవేర్చడం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో చొప్పదండి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని దాదాపు 700 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధికారులతో కలిసి అందచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవాడి చిరకాల స్వప్నమైన స్వంత ఇంటి నిర్మాణం కోసం గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో సహాయం అందించిన పాపాన పోలేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు.ఈ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా చొప్పదండి నియోజకవర్గంలో గూడు లేని పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత మాదేనని అన్నారు. గత ప్రభుత్వం లాగా ఉన్నోడికే కడుపు నింపే కార్యక్రమాలే కాకుండా ప్రజా ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమం పేద, బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకునే చేస్తున్నామని కాబట్టి మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ మనందరి మంచికోరే కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఉండాలన్నారు. సంక్షేమ పథకాలే కాకుండా మండలంలో అత్యధిక నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని రాబోవు స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడంతో పాటు కొలిమికుంట, చొప్పదండిలో వేసిన బోర్ మోటార్లను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంపీఓ, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుబేరా ట్రేడింగ్ కంపెనీ
## కిక్ మీడియా మాయాజాలం కోట్లలో డబ్బులు వసూల్



పెదకాకాని దుగ్గిరాలజనం రిపోర్టర్ మే 26:రెట్టింపు డబ్బులిస్తానని ఆశ చూపి...కోట్లలో డబ్బులు వసూలు చేసి, పేదల జీవితాలను చిద్రం చేసిన గుంటూరు కుబేరా ట్రేడింగ్ కంపెనీ కిక్ మీడియా ప్రొప్రైటర్ కన్నెగంటి రవి అలియాస్ రవి కుమార్ వెంటనే అరెస్ట్ చేయాలినిందితుడికి / నేరస్తుడికి సపోర్ట్ చేస్తూ బాధితులను బెదిరిస్తున్న అతని భార్య శ్రీమతి శ్రావణి మరియు అతని అన్న కన్నెగంటి వాసు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలిలక్షల్లో వడ్డీలు కట్టలేక ఆత్మహత్యే శరణ్యమంటున్న బాధితులుఎస్సీ బాధితులను కులం పేరుతో దూషించి అంతు చూస్తానని బెదిరించిన సదరు ప్రొప్రైటర్ పై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలి. బాధితులకు న్యాయంగా రావలసిన డబ్బులు ఇప్పించి వారికి జీవించే హక్కును కల్పించాలిఎమ్మార్పీఎస్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాకు రాజు మాదిగ డిమాండ్ బాధితులతో కలిసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కట్టె పోగు బాబురావు మాదిగ పచ్చల శ్రీధర్ మాదిగ చిలువూరు ప్రసాద్ మాదిగ రావూరి కృష్ణారావు గుడిసెంటి నరేష్ ఆవ దూతల మహేష్ తోకల రామారావు మూల్పూరి జగన్ కొండల బాబురావు మూల్పూరీ రూత్ వంగా వెంకటలక్ష్మి కూచిపూడి ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు

## బాకీ ఇవ్వకపోతే ఆత్మహత్యే శరణ్యం..



పొన్నూరు మే 26. జనం రిపోర్టర్: మధ్యవర్తిగా ఉండి రూ.6 లక్షలు బాకి ఇప్పించినందుకు బాకీ ఇవ్వకుండా వేధిస్తున్నందుకు పొన్నూరు పట్టణంలో ఓ యువకుడు యజమాని షాపు ముందు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే పొన్నూరు పట్టణానికి చెందిన ఎయిర్టెల్ వ్యాపారి ఊటుకూరు కిరణ్ తన గుమస్తా రావిపూడి నవీన్ ను మధ్యవర్తిగా పెట్టి వడ్డీ వ్యాపారుల దగ్గర రూ.6 లక్షలు తీసుకున్నాడు. కొంతకాలం బయట వ్యాపారుల దగ్గర కూడా డబ్బులు తీసుకుని ఇటీవల ఐపీ పెట్టి ఊరు నుండి పరారయ్యాడు. బాధితుడు రావిపూడి నవీన్ కు నెల రోజుల్లో ఆరు లక్షలు చెల్లిస్తానని నెలలు గడుస్తున్న ఇవ్వకపోవడంతో వడ్డీ వ్యాపారులు నవీన్ ను ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో సోమవారం పొన్నూరు పట్టణంలోని ఎస్పిపి రోడ్డులో ఉన్న కిరణ్ షాపు వద్దకు వచ్చి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. చుట్టుప్రక్కల షాపుల వారు పెట్రోల్ డబ్బా తీసుకొని పడవేశారు. కిరణ్ తనకు డబ్బులు ఇచ్చే వరకు షాపు నుండి వెళ్ళనని భీష్మించుకోనీ కూర్చున్నాడు. వడ్డీ వ్యాపారులు ఒత్తిడి వలన మానసిక వేదన తో తన కుటుంబంలో భార్యాభర్తలకు గొడవలు వచ్చి భార్య వెళ్ళిపోయిందని మీడియాకు తెలిపారు. నెలల గడుస్తున్న కిరణ్ డబ్బులు చెల్లించకపోవడంతో తానే గుమస్తాగా పనిచేసి వడ్డీలు చెల్లిస్తున్నానని పేర్కొన్నాడు. తనకు డబ్బులు చెల్లించకపోతే ఆత్మహత్యే శరణమని మీడియా ముందు వెల్లడించారు.

## వైకాపా మండలం
## జనరల్ సెక్రెటరీలుగా పాండురంగప్ప ఎంపిక



గుడిబండజనం రిపోర్టర్ మే 26:గుడిబండ మండలం నూతన జనరల్ సెక్రెటరీలుగా పాండురంగప్ప వైఎస్ఆర్సిపి తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జమ్మలబండ పాండురంగప్ప మాట్లాడుతూ గుడిబండ మండలం జనరల్ సెక్రెటరీలుగా ఎన్నిక చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా అధ్యక్షులు ఉషా చరణ్ కి మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తు గ్రామ స్థాయి నుంచి వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి పని చేస్తున్నారు 2029లో మళ్ళీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయడానికిలక్ష్యం అని పేర్కొన్నారు

## మహానాడుకు పయనమైన మండల తెదేపా శ్రేణులు



రాజవొమ్మంగి, మే 26 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని పలు గ్రామాలనుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వైయస్సార్ కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడుకు పయనమయ్యారు మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి సోమవారం రెండు బస్సుల్లో రాజవొమ్మంగి,జడ్డంగి,దూసరపాము చెరుకుంపాలెం తదితర గ్రామాలకు చెందిన తెదేపా శ్రేణులు బయలుదేరి వెళ్లారు వెళ్ళే వారందరికీ స్థానిక నాయకులు చూచే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్,మాజీ సొసైటీ చైర్మన్ గణజాల తాతారావు లు తెలిపారు

## మందకృష్ణ
## మాదిగకు స్వాగతం పలికేందుకు చలో వరంగల్ 31నా



హసన్ పర్తి మండలం జనం రిపోర్టర్ మే 26:ఈ నెల 31న ఛలో వరంగల్పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరండి స్థలం కాళోజీ కళాక్షేత్రం హనుమకొండ జిల్లా రుద్రపోగు సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుహనుమకొండ జిల్లా ఇన్చార్జిభారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ అన్నారు.ఈ రోజు హసన్ పర్తి మండల కేంద్రములో ఎంఎస్ పిజిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశంలో ముఖ్యఅతిథిగా రుద్రపోగు సురేష్ మాదిగ హాజరై మాట్లాడారు.అదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు.హసన్ పర్తి మండలంలోని ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని తెలియజేశారు ఈకార్యక్రమంలో ఎంఎస్ పి జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ, ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, ఎంఎస్ పి మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల సూర్య మాదిగ,ఎంజేఫ్ మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులు సందెల రాజు మాదిగ, ఎంఈఎఫ్ మాదిగ ఎంప్లాయ్ ఫెడరేషన్ మండల అధ్యక్షు జన్ను లక్ష్మణ్ మాదిగ, విహెచ్ పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి బోడ బాబు మాదిగ, ఎంఎస్ పి నాయకులు నందిపాక మొగిలి మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## :కిట్స్ వరంగల్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగపు
## అసిస్టెంట్ ప్రొఫెసర్ హరి కుమార్ అందెం కి డాక్టరేట్



హసన్ పర్తి మండలం జనం రిపోర్టర్ మే 26:వరంగల్లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కిట్స్డబ్ల్యూలో మెకానికల్ ఇంజినీరింగ్ యం ఈవిభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పనిచేస్తున్న హరి కుమార్ అందెంకు హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓ యూ పరీక్షల నియంత్రణ అధికారి పీహెచ్డీ డిగ్రీని ప్రదానం చేసినారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ఈ రోజు విడుదల చేసిన ప్రెస్ నోట్లో, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఎ.హరి కుమార్ డెవలప్మెంట్ ఆఫ్ అల్యూమినియం కాంపోజిట్ ఫోమ్ అభివృద్ధి అనలిటికల్ , న్యూమరికల్ అండ్ ఎక్సపెరిమెంటల్ క్యారెక్టరయిజేషన్ అనే సాంకేతిక అంశం పై థీసిస్ ను ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగానికి కి సమర్పించినారు.ఆయన హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని యం ఈ డి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పి.రమేష్ బాబు పర్యవేక్షణలో తన పరిశోధన ను విజయ వంతంగా కొనసాగించారు అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.తన పరిశోధనలో అల్యూమినియం కాంపోజిట్ ఫోమ్ల తయారు చేయడానికి మరియు వాటి యొక్క వివిధ ప్రాపర్టీస్ ను వర్గీకరించడానికి హరి కుమార్ పూర్తి క్రమబద్ధమైన సాంకేతికతను అభివృద్ధి చేశారు.ఇది ప్యాకేజింగ్,ఆటోమోటివ్, ఏరోస్పేస్ పరిశ్రమలో విస్తృత ఇంజనీరింగ్ అనువర్తనాలను కలిగి ఉన్నాయి ఆయన నిర్ధారించారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి.కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్



వి.లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యం యల్ ఏ కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి, సంయుక్తంగా ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు మరింత వర్తించే వాస్తవ ప్రపంచ సమస్యలకి అవసరమైన పరిశోధనలు చేసినందుకు ఎ.హరికుమార్ నీ శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొ. పి. రమేష్ రెడ్డి, యం ఈ విభాగపు హెడ్, ప్రొఫెసర్ శ్రీకాంత్ పబ్బ, సెంటర్ ఫర్ ఐస్యూర్ అర్ఈ-హెడ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగపు ప్రొఫెసర్ కె.రాజ నరేందర్ రెడ్డి,యం ఈ విభాగపు ప్రొఫెసర్. కె. శ్రీధర్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ పి.ఆర్.ఓ, డాక్టర్ డి. ప్రభాకరా చారి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్డి నీ పొందడం పట్ల హరికుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

# ఏద్దైనా దేశంలో ఒక మూర?



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, (జనం రిపోర్టర్):హైదరాబాద్,మైన ప్రతిపక్షం లేదా డబ్బుకు అమ్ముడుపోయిన దళారీ ప్రతిపక్షం గెలిచిన యుద్ధాన్ని ఎలా ఓడిస్తుందో, బ్రిటన్ మరియు అర్జెంటీనా మధ్య జరిగిన ఫాక్లాండ్ యుద్ధం ద్వారా ప్రపంచం మొత్తం తెలుసుకుంది.ఫాక్లాండ్ అనేది అర్జెంటీనాకు దగ్గరగా ఉన్న ఒక పెద్ద ద్వీప సమూహం, ఇది బ్రిటన్ కాలనీ. భారతదేశానికి అండమాన్ ఎలాగో బ్రిటన్కు ఫాక్లాండ్ అలా. కానీ బ్రిటీష్ వారు భారతదేశాన్ని వదిలి వెళ్ళేటప్పుడు అండమాన్ను భారతదేశానికి అప్పగించారు, కానీ ఫాక్లాండ్ను మాత్రం తమ అధీనంలోనే ఉంచుకున్నారు.తరువాత 80వ దశకంలో అర్జెంటీనా ఫాక్లాండ్ను తమ ద్వీప సమూహంగా ప్రకటించి, ఫాక్లాండ్పై దాడి చేసి అక్కడ ఉన్న బ్రిటీష్ ఆర్మీని నాశనం చేసింది.ఈ యుద్ధం అర్జెంటీనాకు దగ్గరగా జరుగుతోంది కాబట్టి, ఈ యుద్ధంలో అర్జెంటీనాకే పైచేయి ఉంది. అప్పట్లో బ్రిటన్ ప్రధానమంత్రి మార్గరెట్ థాచర్.అర్జెంటీనా తమ ఒక పెద్ద యుద్ధనౌకను సముద్రంలో ఒక రహస్య ప్రదేశంలో ఉంచి, అక్కడి నుండి బ్రిటీష్ నౌకలపై క్షిపణులతో దాడి చేస్తోంది. ఈ యుద్ధంలో బ్రిటన్ దాదాపు ఓడిపోయింది.అప్పుడే బ్రిటన్ ఒక మిలిటరీ అడ్వైజర్ మార్గరెట్ థాచర్తో, “మీరు మీడియాలో మీ మంత్రి ద్వారా ఒక వార్త ప్రచారం చేయండి, మేము అర్జెంటీనా యుద్ధనౌకపై దాడి చేసి నాశనం చేశామని.”బ్రిటన్ రక్షణ మంత్రి మీడియా ముందుకు వచ్చి, “బ్రిటన్ ఇప్పుడు దాదాపు గెలిచింది, ఎందుకంటే మేము అర్జెంటీనా యుద్ధనౌకను నాశనం చేశాము” అని చెప్పారు. వెంటనే అర్జెంటీనా ప్రతిపక్షం రోడ్లపైకి వచ్చి అర్జెంటీనా ప్రభుత్వంపై ఆందోళనలు ప్రారంభించింది. ప్రతిపక్షం పార్లమెంట్ నుండి రోడ్ల వరకు గందరగోళం సృష్టించింది. తప్పనిసరి పరిస్థితుల్లో అర్జెంటీనా అధ్యక్షుడు తమ యుద్ధనౌక సురక్షితంగా ఉందని, ఫలానా చోట ఉందని చెప్పాల్సి వచ్చింది. అర్జెంటీనా అధ్యక్షుడు యుద్ధనౌక స్థానాన్ని చెప్పిన కొన్ని గంటల్లోనే, బ్రిటన్ తమ హార్నెట్ విమానాలను పంపి ఆ యుద్ధనౌకను ధ్వంసం చేసింది, మరియు అర్జెంటీనా ఘోరంగా ఓడిపోయింది.అందుకే మీరు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రణదీప్ సుర్జేవాలా, సంజయ్ సింగ్ లేదా కేజ్రీవాల్ వంటి వారు ప్రభుత్వంపై ప్రశ్నలు వేస్తున్నప్పుడు చూడండి, అప్పుడు మీకు అర్థమవుతుంది, వీరు అర్జెంటీనా దళారులు, భారతదేశాన్ని ఓడించడానికి సుపారీ తీసుకున్నారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా గారు????



(జనం రిపోర్టర్):సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్.హైదరాబాద్, మే 26.ఢిల్లీలో రోజుకు 200 నుండి 300 మంది బంగ్లాదేశ్ రోహింగ్యా ముస్లింలు పట్టుబడుతున్నారు సుమారు ఇప్పటివరకు 11 వేలు మంది దొరికారు ఢిల్లీ మొత్తం గల్లీ గల్లీలో పోలీస్లు వెతుకుతున్నారు 2026 నాటికి ఢిల్లీ మొత్తం శుద్ధి చేస్తారు... డబుల్ ఇంజన్ సర్కార్ అంటే రాష్ట్రంలో బిజెపి ముఖ్యమంత్రి ఉండి కేంద్రంలో బిజెపి ఉంటే చాలు నిర్ణయాలు అతి భయంకరంగా ఉంటాయి ఓటు బ్యాంకు రాజకీయాలు ఐతే బిజెపి 100% చెయ్యదుబంగ్లాదేశ్ నుండి అక్రమ వలసదారులు ముందుగా పశ్చిమ బెంగాల్ వెళ్లి అక్కడ ఆధార్ కార్డు రేషన్ కార్డ్ ఓటు గుర్తింపు కార్డు తీసుకొని మెల్లగా హిందువులు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు బయలుదేరి అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకొని గవర్నమెంట్ భూములను దేవాలయ భూములను మెల్లమెల్లగా పెత్తనాలు చెలాయిస్తూ హిందువుల అమ్మాయిల లవ్ జిహాద్ లోకి దింపుతూ తర్వాత అన్నిట్లో వాళ్ళదే పై చేయి ఉండాలి అని గొడవలు పెడతారుఆంధ్రప్రదేశ్ కూటమి రేఖ గుప్తా గారిని చూసి నేర్చుకొండి ఓటు బ్యాంకు రాజకీయాలు మానండి... మీ రాజకీయాలు వల్ల మొన్న వైజాగ్ జస్ట్ మిస్ అయ్యింది...!

## శ్రీ బీరన్న స్వామి
## బోనమెత్తి సందడి చేసిన ఎమ్మెల్యే నాగరాజు

డప్పు సప్పులతో,మంగళ వాయిద్యాలతో ఎమ్మెల్యే నాగరాజుని ఘన స్వాగతం పలికిన గొల్ల కురుమ సోదరులు



హసన్ పర్తి మండలం మే 26 జనం రిపోర్టర్ :గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని హసన్ పర్తి శ్రీ బీరన్న ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ బీరన్న కామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుతొలుత ఎమ్మెల్యే నాగరాజుకు గొల్ల గొంగడి కప్పి ఘన స్వాగతం పలికిన గొల్ల కురుమ సోదరులుఅనంతరం గొల్ల కురుమలు ఏర్పాటు చేసిన బోనాలను ఎత్తిన ఎమ్మెల్యే నాగరాజుఅనంతరం హసన్పర్తిటౌన్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారుఅనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూగొల్ల కురుమ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ వీరన్న కామారాతి బోనాల పండుగ పాల్గొని బోనమెత్తి ఆలయంలో ప్రత్యేక పూజ స్వామి వారి ఆశీస్సులు పొందడం నాకు చాలా సంతోషంగా అనిపించింది.అలాగే గుడికి వచ్చే కచ్చ రోడ్డుకు 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి త్వరలోనే రోడ్డు నిర్మాణం చేసే విధంగా కృషి చేస్తానని గొల్ల కురుమ సోదరులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి సభ్యులు నమ్మిండ్ల శ్రీనివాస్, ఆత్మకూరు ఏఎంసీ వైస్ తంగేళ్లపల్లి తిరుపతి,మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి,ఎల్ఐసి వెంకన్న,గొర్రె కిరణ్, తాళ్ల మధు,మాజీ దేవస్థానం చైర్మన్లు అరెల్లి వెంకట స్వామి, జన్ను రవీందర్, బస్కురి శ్రీనివాస్, డైరెక్టర్లు కనపర్తి రాజు, వేల్పుల సాంబయ్య,కొండమిది సంతోష్,శీలం రమేష్,బిగుల సురేష్,నాయకులు మేకల ఆనంద్, పోతరాజు ప్రభాకర్, ననంశెట్టి స్వామి,పెద్దమ్మ నరసింహ రాములు,వేల్పుల సంపత్,సాయిని రామ్, రాజు, వల్లాల గంగన్న,పార్ష సతీష్, రాజు,రామంచ ఐలయ్య, సందరాజ్, సంతోష్, పల్లపు అనూష, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గొల్ల కురుమ సోదరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## నేనుబిమీకుబిహెచ్చరికబిచేస్తున్నాను



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, (జనం రిపోర్టర్):హైదరాబాద్, మే 26.మిమ్మల్ని హత్యలు చేస్తారు.మానభంగాలు చేస్తారు.నడి రోడ్లో కొడతారు.కానీ మిమ్మల్ని రక్షించడానికి ఎవ్వరు రారు. మీరు నినాదాలు చేస్తారు.మీ సంఘం తరపున పిర్యాదులు ఇస్తారు. ఇంకా బంద్ కి పిలుపునిస్తారు.ప్రభుత్వం మరియు పాలకులు మీ మాట వింటారా ??? వినరు.అరెస్ట్ చేస్తారు.తరువాతైనా న్యాయం జరుగుతుందా???? ప్రశ్న న్యాయం గురించి కాదు, ప్రశ్న ఈ దాడులు మీ మీదనే ఎందుకు జరుగుతాయి???ఇవన్నీ మీ మీదనే ఎందుకు జరుగుతాయి?? ఎందుకంటే మీరు పాలకులు కారు. ఎలక్షన్లలో మీ కులం వాళ్లే వివిధ అగ్రకుల పార్టీలకు అమ్ముడు పోతారు.అమ్ముడు పోయిన వాళ్ళను మీ నాయకుడిగా అనుకోని తన్నులు తింటూనే ఉంటారు. మీ పైన జరిగే అత్యాచారాల పైన ఏ ఒక్క నాయకుడైన వాళ్ళ పార్టీ లైన్ కాదని ఒక్క మాటైనా మాట్లాడుతారా?? ఎంత మంది నాయకులు సమాజ హితము కొరకు పార్టీలు వదలి పని చేస్తున్నారు?? అంటే వాళ్లకు సమాజముకంటె ఆయా పార్టీలే ముఖ్యం.మన జనాలకీ ఇలాంటి దళారీ నాయకులు ఉన్నన్ని రోజులు అత్యాచారాలు జరుగుతూనే ఉంటాయి. మీరు పాలకులు కావాలి ఎందుకంటే పాలకులపైన ఎప్పుడు కూడా అత్యాచారాలు జరగవు. “ఇప్పుడు చెప్పండి ఎంతమంది బ్రాహ్మణుల మీద, ఎంత మంది కమ్మల మీద, రెడ్ల మీద మరియు వెలమల మీద అత్యాచారాలు జరుగుతాయి??? “జరగవు. ఎందుకంటే వాళ్ళు పాలకులు, మీ వర్గాల వాళ్లే వాళ్లకు (అగ్రకుల పాలకులకు )ఓట్లేసి పాలకులను చేస్తున్నారు. అగ్రకుల పాలక వర్గాల పార్టీలకు ఓట్లేయడం ఆపేయండి. ఓట్లు వెనుకబడిన మరియు అణగారిన వర్గాలకు వేయండి. గెలవకపోయిన కనీసం ఓడగొట్టే స్థాయిలో అయితే ఉంటారు.సమాజ నిర్మాణము కొరకు నిజాయితీగా పని చేస్తే, ఈ రోజు కాకపోయినా రేపయిన పాలకులు అవుతారు మన్యవార్ కాన్షీరాం

## మోడీతో పోరాడటం ఇంత కష్టమని ఉగ్రవాదులు కలలో కూడా ఊహించి ఉండరు..



**న్యూఢిల్లీ,:** ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించనున్నారు. దీనితో పాటు, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. వడోదరలో అద్భుతమైన రోడ్‌షో తర్వాత, ప్రధాని మోదీ దాహోద్‌కు బయలుదేరి వెళ్లారు, అక్కడ ప్రధాని మోదీ లోకో మాన్యుఫ్యాక్చరింగ్ షాప్-రోలింగ్ స్టాక్ వర్క్‌షాప్‌ను ప్రారంభించి, ఉద్యోగులతో సమావేశమయ్యారు. గుజరాత్‌లోని దాహోద్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ, ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.

## కవిత లేఖ కలకలం.. కేసీఆర్ పై ఈటల షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్, :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. గులాబీ పార్టీలో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈటల మాట్లాడుతూ, కేసీఆర్ ఒకరిపై నెగటివ్ అభిప్రాయం పెంచుకుంటే ఇక ఆయనను ఒప్పించటం అసాధ్యమని అన్నారు. కవిత విషయంలోనూ ఇదే జరిగింది అని భావిస్తున్నట్లు తెలిపారు. "కేసీఆర్ తనకు తాను చక్రవర్తిలా భావిస్తారు. ఆయనను ఎవరు ప్రశ్నించకూడదు, విమర్శించకూడదు. ఆయన మాటే శాసనం," అని ఈటల వ్యాఖ్యానించారు. 20 ఏళ్ల పాటు కేసీఆర్‌తో పనిచేసిన అనుభవంతో మాట్లాడుతూ, "అయన పక్కన ఉండటం అంటే పూర్తిగా ఆయన్ని అనుసరించాల్సిందే. ఆయన్ను విమర్శించినవారిని ఆయన సహించరు. అతని పాలన రాచరికపు ధోరణిలో సాగుతుంది," అని ఆరోపించారు. కేసీఆర్ నమ్మినవారినే అవసరమైనప్పుడు వాడుకుని తరువాత వదిలేస్తారని, ఇదే ఆయన రాజకీయం కుదించడానికి కారణమైందన్నారు. కవిత విషయంలో కుటుంబంలో ఏదో తేడా వచ్చి ఉండొచ్చని, మళ్లీ కలవడానికి అవకాశం లేదని ఈటల స్పష్టం చేశారు. ఈటల తనను కేసీఆర్ ఎందుకు దూరం చేసుకున్నారన్న అంశంపై మాట్లాడుతూ, "ఎవరో చెప్పిన మాటలపై నమ్మకంతోనే ఆయన నన్ను పక్కన పెట్టారు. ఇదే విధంగా హరీశ్ రావుతోనూ 2016 నుంచే ఇబ్బందులు నడుస్తున్నాయి," అన్నారు. హరీశ్ రావు బీజేపీతో టచ్‌లో ఉన్నారని వస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, "అయన మాతో టచ్‌లో లేరు" అని స్పష్టం చేశారు.

## తెలంగాణ ప్రయోజనాలు కాపాడలేని ఆ పార్టీ ఎంపీలు రాజీనామా చేయాలి..




**హైదరాబాద్, :** సూర్యాపేట జిల్లాలోని ఆత్మకూరు మండలం ఏపూరు గ్రామంలో ఐకేపీ కేంద్రంలో తడిసి మొలకెత్తిన ధాన్యం రాశులను పరిశీలించి, రైతులతో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొమ్మిది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాలను సమర్థవంతంగా వాడుకున్నాం అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఏపీ సీఎం చంద్రబాబు కృష్ణా జలాలను తరలించుకుని పోతున్నారని పేర్కొన్నారు. కృష్ణా జలాలను వాడుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని కేఆర్ఎంబీ చెప్తుంది.. ఈడీ చార్జ్ షీట్ లో తన పేరు రాగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని వద్దకు వెళ్లారు అని బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఇక, నీటి హక్కుల సాధన కోసం తెలంగాణ వాదులు, రైతులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి అని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ వద్ద పైరవీలు చేసుకునేందుకు.. చంద్రబాబు చుట్టూ తెలంగాణ నేతలు తిరుగుతున్నారు.. ఆంధ్ర రాష్ట్రం సాగు, నీటి ప్రాజెక్టులకు ప్రధాని పెద్దపీట వేస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదపడం లేదు అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడలేని భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు రాజీనామా చేయాలని జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు.

## కాకాణికి రిమాండ్.. జైలుకు తరలింపు..




**అమరావతి,:** మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి రిమాండ్ విధించింది కోర్టు.. కాకాణిని వెంకటగిరి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు పోలీసులు.. ఈ నేపథ్యంలో వెంకటగిరిలో అప్రమత్తమైన పోలీసులు.. వెంకటగిరి కోర్టు పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేశారు.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు గూడూరు డీఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం, అభ్యంతరం వ్యక్తం చేసిన గిరిజనులపై బెదిరింపులకు దిగడం లాంటి తదితర అభియోగాలపై నెల్లూరు జిల్లా పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా.. దాదాపు 55 రోజులుగా పరారీలో ఉన్న కాకాణిని ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు.. అయితే, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి వచ్చేనెల తొమ్మిది వరకు రిమాండ్ విధించారు న్యాయమూర్తి.. దీంతో, వెంకటగిరి నుంచి నెల్లూరు సెంట్రల్ జైలుకి కాకాణిని తరలించారు పోలీసులు.

## రెడీ అవుతున్న భారత హై స్పీడ్ రైల్

### బుల్లెట్ రైలు వస్తోందీ..
### రూ.1,08,000 కోట్ల వ్యయం
### గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగం
### ముంబై టు సబర్మతి.. రెండు గంటల్లోనే
### 2028లో సాకారం కానున్న ప్రాజెక్టు
### పనుల్లో వేగం పెంచిన రైల్వే శాఖ



దేశీయ ప్రయాణికుల రవాణా వ్యవస్థలో వందే భారత్ రైలు ఒక పెద్ద ముందడుగు. సౌకర్యవంత ప్రయాణ అనుభూతికి ఈ రైలు ప్రసిద్ధి. గంటకు గరిష్ఠంగా 180 కిలోమీటర్ల వేగంతో కూడా ప్రయాణించగలదు. దీన్ని మించిన వేగంతో దూసుకుపోయే 'హై స్పీడ్ రైల్' కొద్దిరోజుల్లో పట్టాలెక్కనుంది. భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక ముంబై-అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ (ఎంఏహెచ్ఎస్ఆర్) ప్రాజెక్టు వేగం పుంజుకుంది. 2026 నాటికి పాక్షిక కార్యకలాపాలు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. అన్నీ అనుకూలిస్తే 2028 నాటికి ప్రాజెక్ట్ పూర్తై బుల్లెట్ రైల్ దూసుకెళ్లనుంది. తద్వారా ప్రపంచంలో హై స్పీడ్ రైల్ వ్యవస్థ కలిగిన అతికొద్ది దేశాల సరసన భారత్ నిలవనుంది. హైస్పీడ్ రైలు ప్రాజెక్టు కోసం 300 కి.మీ. వయాడక్ట్‌లు పూర్తయినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల తెలిపారు. ముంబై-అహ్మదాబాద్ కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు. బుల్లెట్ రైలు గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించనుంది. ముంబైలో మొదలై సూరత్, వడోదర, అహ్మదాబాద్ స్టాప్స్‌నకు పరిమితమైతే చివరి స్టాప్ అయిన సబర్మతికి 2 గంటల 7 నిమిషాల్లోనే ఈ రైలు చేరనుంది. అన్ని స్టాప్స్‌లోనూ ఆగితే 2 గంటల 58 నిమిషాల సమయం తీసుకుంటుంది. ఈ కారిడార్‌లో 12 స్టేషన్లు ఉన్నాయి. వీటిలో గుజరాత్‌లో ఎనిమిది, మహారాష్ట్రలో నాలుగు ఉన్నాయి. ముంబై స్టేషన్స్ భూగర్భంలో నిర్మిస్తుండగా మిగిలిన థానే, విరార్, బోయిసర్, వాపి, బిలిమోరా, సూరత్, భరూచ్, వడోదర, ఆనంద్, అహ్మదాబాద్, సబర్మతి వద్ద ఎలివేటెడ్ స్టేషన్స్ రానున్నాయి.

### సముద్రగర్భ రైల్ టన్నెల్..

బుల్లెట్ రైలు కారిడార్‌లో 21 కిలోమీటర్ల పొడవైన సముద్రగర్భ రైల్ టన్నెల్ ప్రత్యేక ఆకర్షణ. ఇది ముంబై-థానే మధ్య ఏర్పాటవుతోంది. ఇందులో భారత్‌లోనే మొట్టమొదటి 7 కి.మీ. పొడవైన సముద్రగర్భ సొరంగం కూడా ఉంది. 13.1 మీటర్ల వ్యాసం కలిగిన ఒకే ట్యూబ్ సొరంగంలో రెండు ట్రాక్‌లు ఉంటాయి. ముంబై-అహ్ముదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్టులో 465 కి.మీ. మేర ఎలిమేటెడ్ కారిడార్ ఉంటుంది. ప్రధానంగా ఫుల్ స్పాన్ లాంచింగ్ మెథడ్ ఉపయోగించి నిర్మిస్తున్నారు. వయాడక్ట్ నిర్మాణంలో ఉపయోగించే సంప్రదాయ సెగ్మెంటల్ నిర్మాణ సాంకేతికత కంటే ఇది 10 రెట్లు వేగంగా ఉంటుంది. ఈ ప్రత్యేకమైన నిర్మాణ పద్ధతిని దేశంలో మొదటిసారిగా ఉపయోగిస్తున్నారు. ఈ సాంకేతికతను ఉపయోగించే, నైపుణ్యం సాధించిన ప్రపంచంలోని అతి కొద్ది దేశాలలో భారత్ ఒకటి.

### ట్రయల్ రన్ గుజరాత్‌లో..

ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్న నేషనల్ హై-స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రకారం.. 383 కి.మీ. పీయర్ పనులు, 401 కి.మీ. ఫౌండేషన్, 326 కి.మీ. గర్డర్ క్యాస్టింగ్ కూడా పూర్తయ్యాయి. ఇప్పటివరకు రూ.67,486 కోట్లు ఖర్చయ్యాయి. ప్రాజెక్టు పూర్తి అయ్యేసరికి వ్యయం భారీగా పెరిగే అవకాశం ఉంది. 2026లో మొదటి ట్రయల్ రన్ గుజరాత్‌లో 50 కి.మీ.లో నిర్వహించనున్నారు. ఢిల్లీ-వారణాసి, చెన్నై-మైసూరు వంటి కారిడార్లలో హెచ్ఎస్ఆర్ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం జరుగుతోంది. ముంబై-హైదరాబాద్, ఢిల్లీ-అహ్మ్మదాబాద్ కారిడార్లు పరిశీలనలో ఉన్నాయి.

### ఆటంకాలు దాటుకుని..

కోవిడ్-19 మహమ్మారి, మహారాష్ట్రలో భూసేకరణ, అనుమతుల జాప్యం.. వంటి కారణాలు బుల్లెట్ రైలు ప్రాజెక్టును రెండున్నరేళ్లు వెనక్కి నెట్టాయి. మౌలిక సదుపాయాలు, రోలింగ్ స్టాక్, సిగ్నలింగ్ వ్యవస్థ ఖరీదు భారం కావడం వంటి సవాళ్లను ఎదుర్కొంది. భారత రైల్వేల సొంత ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, ప్రభుత్వ అధీనంలో ఉన్న బీఈఎంఎల్‌ను సంయుక్తంగా 280 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే రెండు ప్రోటోటైప్ రైలు సెట్లను (ఒక్కొక్కటి ఎనిమిది కార్లు) రూపొందించి తయారు చేయడానికి కేంద్రం అనుమతి ఇచ్చింది. ఆర్థిక సహాయంతోపాటు భారత్‌లో సమాచార సేకరణ, పరీక్షల కోసం రెండు షింకన్సెన్ రైళ్లను (జపాన్ బుల్లెట్ రైళ్లు) 2026 నాటికి జపాన్స్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్స్ ఏజెన్సీ (జికా) ఉచితంగా సరఫరా చేయనుంది. సిగ్నలింగ్ వ్యవస్థకు ప్రత్యామ్నాయాలను అందించేందుకు ఆల్‌స్టమ్-ఎల్అండ్‌టీ, డీఆర్ఏ-సీమెన్స్ ్ర జాయింట్ వెంచర్లు టెండర్ల కోసం బిడ్డింగ్ చేస్తున్నాయి.

### హెచ్ఎస్ఆర్‌గా పరిగణించాలంటే..

హై-స్పీడ్‌గా పరిగణించాలంటే రైళ్లు వాటి కోసం ప్రత్యేకంగా కేటాయించిన ట్రాక్‌లపై గంటకు 250 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో వెళ్లాలి. సాధారణంగా వీటికి నూతన, ప్రత్యేకంగా రూపొందించిన మార్గాలు అవసరం. కొన్ని హెచ్ఎస్ఆర్ వ్యవస్థలు ప్రస్తుత నెట్‌వర్క్‌లోని కొంత ట్రాక్‌లను ఉపయోగిస్తాయి. అధిక వేగానికి తగ్గట్టుగా ట్రాక్‌లలో మార్పు, సిగ్నలింగ్‌ను మెరుగుపరచడం వంటివి చేయాల్సి ఉంటుంది. కఠిన భద్రతా ప్రమాణాలు, తగినంత విద్యుత్ సరఫరా, శిక్షణ పొందిన ఆపరేటింగ్ సిబ్బంది, మెరుగైన నిర్వహణ తప్పనిసరి.

### వాటి అనుభవాల నుంచి..

జపాన్, ఫ్రాన్స్ ్ర, జర్మనీతో సహా అభివృద్ధి చెందిన దేశాల్లో హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్ ఉంది. ప్రపంచంలో అతిపెద్ద హెచ్ఎస్ఆర్ నెట్‌వర్క్ ఉన్న దేశం చైనా. ఇండోనేషియా, ఉజ్బెకిస్తాన్ వంటి మధ్య ఆదాయ దేశాలు సైతం హెచ్ఎస్ఆర్ జాబితాలో ఉన్నాయి. ఇప్పటికే హెచ్ఎస్ఆర్ నెట్‌వర్క్‌లను కలిగి ఉన్న దేశాల్లో పరిస్థితులపై పూర్తిస్థాయిలో మనం అధ్యయనం చేయాలి. అలాగే బుకింగ్స్ సమస్యలు (ఉజ్బెకిస్తాన్స్ ), భారీ నిర్వహణ వ్యయాలు (చైనా), శబ్ద కాలుష్యం (జపాన్స్ ) వంటి విషయాల్లో ఈ నెట్‌వర్క్‌లు ఎదుర్కొన్న విమర్శలపైనా దృష్టిపెట్టాలి. అప్పుడే మన బుల్లెట్ రైలు బ్రేకులు లేకుండా యమస్పీడుగా దూసుకెళ్తుంది.

### రూ.లక్ష కోట్ల ప్రాజెక్టు

ముంబై-అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ (ఎంఏహెచ్ఎస్ఆర్) ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,08,000 కోట్లు. ఇందులో 81 శాతం నిధులను జపాన్స్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్స్ ఏజెన్సీ (జికా) ద్వారా జపాన్స్ ప్రభుత్వం సమకూరుస్తోంది. ఈ ప్రాజెక్టులో రైల్వే మంత్రిత్వ శాఖకు 50 శాతం, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెరి 25 శాతం వాటా ఉంది. మొత్తం 1,389.5 హెక్టార్ల భూమిని సమీకరించారు.

## పగడపు దిబ్బలకు ముప్పు

### కూటమి విధ్వంస రచన
### సముద్ర పర్యావరణంపై పగబట్టిన ప్రభుత్వం
### సంపద సృష్టి కోసం సాగర తీరంలో పర్యాటక ప్రాజెక్టులు
### జీవ వైవిధ్యం కోసం పగడపు దీవుల్ని కాపాడుతున్న ఎన్జీవో సంస్థ ప్లాటిపస్
### పదేళ్లపాటు సంరక్షిస్తే సముద్ర తీర సంరక్షణ
### తిమ్మాపురం నుంచి మంగమారిపేట వరకు విస్తరించిన కోరల్ రీఫ్స్
### ఆ ప్రాంతంలోనే వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు ప్రభుత్వ కుట్ర
### పగడపుదిబ్బల రక్షణ కోసం పోరాటం చేస్తున్న ప్లాటిపస్ ప్రతినిధులు



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తీరంలో ఎక్కడా లేని విభిన్న పగడపు దిబ్బలకు చిరునామాగా ఉన్న విశాఖ తీరంలో విధ్వంసకాండకు తెరతీసేందుకు కూటమి ప్రభుత్వం కుట్రపన్నుతోంది. సంపద సృష్టి కోసం.. పర్యాటకం పేరుతో.. పర్యావరణంపై వేటు వేస్తున్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు ప్లాటిపస్ ఎన్జీవో సంస్థ సముద్ర గర్భంలో పగడపు దీవుల్ని కాపాడుకుంటూ వస్తోంది. మరో పదేళ్ల పాటు వాటిని సంరక్షిస్తే.. మరింత విస్తరించి.. సాగరతీర స్వచ్ఛతతో పాటు.. కోతకు గురయ్యే ప్రమాదం నుంచి కాపాడవచ్చు. కానీ కూటమి ప్రభుత్వం ఇవేమీ పట్టనట్లుగా మంగమారిపేట తీరంలో వాటర్‌స్పోర్ట్స్‌కు టెండర్లు ఆహ్వానించి విధ్వంస రచనకు సంతకం చేస్తుండటంతో పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగడపుదిబ్బల రక్షణ కోసం పోరాటం కొనసాగించేందుకు ప్లాటిపస్ సంస్థ ప్రతినిధులు నడుంబిగించారు. కోస్తా తీరంలో పగడపు దిబ్బలు అస్సలుండవని గతంలో అనేక సర్వేలు చెప్పినప్పటికీ, ఇటీవల జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరిశోధనలు ఆ వాదనను తప్పని నిరూపించాయి. విశాఖ సాగరతీరంలో విభిన్న రకాల కోరల్స్ (పగడపు దిబ్బలు) ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా మంగమారిపేట ప్రాంతంలో సాగరగర్భంలో విభిన్న పగడపు దిబ్బలు ఉన్నట్లు అన్వేషణలో తేలింది. దీని వెనుక ప్లాటిపస్ ఫౌండేషన్ కృషి ఎంతో ఉంది. తిమ్మాపురం, రుషికొండ, మంగమారిపేట మొదలైన ప్రాంతాల్లో నిరంతరం సాగరగర్భ స్వచ్ఛత కోసం ఈ సంస్థ ఏళ్ల తరబడి శ్రమిస్తోంది. సముద్రపు లోతుల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను ఇప్పటివరకు 2 లక్షల 60 వేల కిలోల వరకు తొలగించారు. అక్కడ ఉన్న పగడపు దిబ్బలను సంరక్షిస్తూ వాటి అభివృద్ధి కోసం స్కూబా డైవర్లతో కలిసి నిరంతరం కృషి చేయడంతో మంగమారిపేట, తిమ్మాపురం ప్రాంతాల్లో ఇవి విస్తరించాయి. స్కెలరాక్టినియా కోరల్స్, పవోనా ఎస్పీ, లిథోఫిలాన్ ఎస్పీ, మోంటీపోరా ఎస్పీ, పోరిటెస్ ఎస్పీ, హెక్సాకోరిలియా, ఆక్టోకోరలియా, డిస్కోసోమా, లోబాక్టిస్ వంటి అరుదైన పగడపు దిబ్బలు విస్తారంగా ఉన్నాయి.

### జీవవైవిధ్యానికి ప్రతిరూపాలు

ఈ కోరల్స్ ద్వారా సముద్ర జీవజాలాన్ని సంరక్షించుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సముద్ర గర్భంలో పర్యావరణ పరిరక్షణ వ్యవస్థలుగా పగడపు దిబ్బలను పిలుస్తారు. పగడాల ద్వారా స్రవించే కాల్షియం కార్బొనేట్ నిర్మాణాల వల్ల ఇవి ఏర్పడతాయి. ఇవి అనేక పోషకాలను కలిగి ఉంటాయి. పగడపు దిబ్బలు సముద్రగర్భంలో అత్యంత వైవిధ్యమైన పర్యావరణ వ్యవస్థలను ఏర్పరుస్తాయి. ఇవి ఉంటే సముద్ర జీవరాశులు ఎక్కువగా వృద్ధి చెందడానికి ఉపయోగపడతాయి. సముద్రంలోని చేపలతో పాటు 25 శాతం జీవులకు సముద్ర వర్షారణ్యాలు అని పిలిచే పగడపు దిబ్బలే ఆవాసాలు. రంగురంగుల చేపల నుంచి గంభీరమైన సముద్ర తాబేళ్ల వరకు లెక్కలేనన్ని జాతులకు ఇవి కీలకమైన ఆశ్రయం, సంతానోత్పత్తి ప్రదేశాలుగా మారి ఆహార వనరులను అందిస్తాయి. చేపలు, మొలస్కా, ఇతర జీవజాతులు, క్రస్టేసియన్లు, స్పాంజ్‌లు మొదలైన సముద్ర జాతుల ఉత్పత్తి పెరిగేందుకు ఇవి అనువైన వాతావరణాన్ని అందిస్తాయి.

### 'కూటమి'కాసుల కక్కుర్తికి బలి.!

తీరప్రాంత నిర్మాణాలు పెరగడం, ఉష్ణోగ్రతలు పెరగడం కారణంగా ఇప్పటికే 33 శాతం పగడాలు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయి. వాతావరణ మార్పులు, విధ్వంసకర మానవ చర్యల వల్ల వీటి మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. తీరప్రాంతాన్ని రక్షించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయనే ఉద్దేశంతో ప్లాటిపస్ సంస్థ ఈ పగడపు దిబ్బలను సంరక్షిస్తోంది. అయితే ఇలాంటి అరుదైన ప్రాంతంపై ఇప్పుడు కొందరు కూటమి నేతల కన్ను పడింది. సంపద సృష్టి పేరుతో తిమ్మాపురం నుంచి మంగమారిపేట వరకు ఆక్వా స్పోర్ట్స్‌ను అభివృద్ధి చేసేందుకు టెండర్లు ఆహ్వానించారు. వాస్తవానికి ఈ ప్రాంతం వాటుర్‌స్పోర్ట్స్‌కు అనువుగా లేకుపోయినా కేవలం కొన్ని సంస్థలుకు భూములు కట్టబెట్టేందుకే పర్యాటక శాఖ ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. టూరిజం మంత్రి అండదండలున్న ఒక సంస్థ కోసం పగడపు దిబ్బలును నాశనం చేసేందుకు సిద్ధమవుతున్నారని మూర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే పగడపు దిబ్బలను సంరక్షించేందుకు ప్లాటిపస్ ఫౌండేషన్ సంస్థ పోరాటానికి సిద్ధమైంది. ఈ ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్ వద్దని, వాటిని వేరే ప్రాంతానికి తురులించాలని వారు అధికారులను కోరుతున్నారు.

### పదేళ్లపాటు సంరక్షించుకోవాలి

కొన్ని తీర ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించి ఆక్వా స్పోర్ట్స్ అభివృద్ధి కోసం ప్రయత్నించడం మంచి పరిణామమే. కానీ అత్యంత అరుదైన, జీవవైవిధ్యానికి, పర్యావరణానికి ఎంతో మేలు చేసే పగడపు దిబ్బలు ఉన్న ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయడం మాత్రం తగదు. గత కొన్నేళ్లుగా మంగమారిపేట ప్రాంతంలో కోరల్ రీఫ్స్‌ను పెంచుతూ వస్తున్నాం. వీటిని మరో పదేళ్లపాటు సంరక్షించుకుంటే ఈ ప్రాంత సముద్ర తీరం మరింత ఆహ్లాదకరంగా మారుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నాం

## దేశంలో 26,367 ఈవీ పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లు




దేశవ్యాప్తంగా విద్యుత్ వాహనాల (ఈవీ) అమ్మకాలతోపాటు.. వాటి విద్యుత్ వినియోగమూ పెరుగుతోంది. 2024-25లో రికార్డు స్థాయిలో సుమారు 19.65 లక్షల ఈవీలు వినియోగదారుల చేతుల్లోకి వెళ్లాయి. ఈవీల కోసం ఏర్పాటుచేస్తున్న పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లు (పీసీఎస్) కూడా గత మూడేళ్లలో భారీగా పెరిగాయి. కేంద్ర విద్యుత్ సంస్థ (సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ -సీఈఏ) తాజా నివేదిక ప్రకారం.. ఈ స్టేషన్లలో చార్జింగ్ కోసం 2024-25లో వినియోగించిన విద్యుత్ 847 మిలియన్ యూనిట్లు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది 82 శాతం అధికం కావడం గమనార్హం. పీసీఎస్‌లు వినియోగించిన విద్యుత్ విషయంలో తెలుగు రాష్ట్రాలు టాప్ - 7 జాబితాలో ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా.. ఈవీల కోసం ఏర్పాటుచేసిన పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లలో (పీసీఎస్) దేశవ్యాప్త విద్యుత్ వినియోగం 2024-25లో 847.8 మిలియన్ యూనిట్లకు (ఎంయూ) చేరుకుంది. అంత క్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 82 శాతం ఎక్కువ. 2024 ఏప్రిల్ నెలలో వినియోగం 52.88 ఎంయూలు కాగా, 2025 మార్చిలో ఇది 60.7 శాతం పెరిగి 85 ఎంయూలకు చేరింది.

### తెలంగాణ 5.. ఏపీ ఏ7

కేంద్ర విద్యుత్ సంస్థ నివేదిక ప్రకారం పీసీఎస్‌లు వినియోగించే విద్యుత్‌లో ఢిల్లీ 38.69 శాతం వాటాతో ముందంజలో ఉంది. విస్తీర్ణంలో చిన్నదైనప్పటికీ, పీసీఎస్‌ల అధిక విద్యుత్ వినియోగానికి కారణం.. రాజధానిలో ఈవీల అమ్మకాలు దూసుకెళ్లడమే. మహారాష్ట్ర 25.57 శాతం, కర్ణాటక 9.39, గుజరాత్ 7.56 శాతాలతో ఆ తరువాతి స్థానాల్లో నిలిచాయి. తెలంగాణ 5వ స్థానంలోనూ, ఆంధ్రప్రదేశ్ 7వ స్థానంలోనూ నిలిచాయి. టాప్ - 4 మినహాయిస్తే.. మిగతా రాష్ట్రాలన్నీ కలిపి 18.78 శాతం విద్యుత్‌ను వినియోగించాయి.

### ఏటా 50,000 స్టేషన్లు

భారత్‌లో 2025 ఏప్రిల్ 1 నాటికి ఉన్న ఈవీల పబ్లిక్ చార్జింగ్ స్టేషన్ల సంఖ్య 26,367. 2022 డిసెంబరుతో పోలిస్తే.. 2024 డిసెంబరు నాటికే వీటి సంఖ్య సుమారు ఐదింతలు కావడం విశేషం. కర్ణాటకలో అత్యధిక సంఖ్యలో 5,880 కేంద్రాలు ఉన్నాయి. మహారాష్ట్రలో 3,746, ఉత్తరప్రదేశ్‌లో 2,137, ఢిల్లీలో 1,951, తమిళనాడులో 1,524 స్టేషన్స్ పనిచేస్తున్నాయి. తెలంగాణలో 976, ఆంధ్రప్రదేశ్‌లో 616 స్టేషన్స్ ఉన్నాయి. 2030 నాటికి ప్రైవేట్ వాహనాల్లో 30 శాతం, వాణిజ్య వాహనాల్లో 70 శాతం, బస్సుల్లో 40 శాతం, ద్విచక్ర, త్రిచక్ర వాహనాల్లో 80 శాతం ఎలక్ట్రిక్‌వే ఉండాలని నీతి ఆయోగ్ లక్ష్యంగా నిర్దేశించింది. దీనికి అనుగుణంగా చార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలు విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఆరేళ్లలో ఏటా దాదాపు 50,000 చార్జింగ్ పాయింట్ల చొప్పున ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ వెల్లడించింది.

### త్రీ వీలర్ల అమ్మకాల్లో నం.1

ఈవీల అమ్మకాల్లో భారత్‌లో రికార్డుల పరంపర కొనసాగుతూనే ఉంది. 2024-25లో 17 శాతం వృద్ధితో 19,64,831 యూనిట్ల ఈవీలు కస్టమర్ల చేతుల్లోకి వెళ్లాయి. ఇందులో టూ వీలర్స్ గతేడాదితో పోలిస్తే 21 శాతం పెరిగి 11,49,307 యూనిట్లు, త్రీ వీలర్స్ 10శాతం అధికమై 6,99,062 యూనిట్లను తాకాయి. 1,07,462 ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ త్రి చక్ర వాహనాల అమ్మకాల్లో రెండేళ్లుగా భారత్ ప్రపంచంలో నంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. చైనా గత ఏడాది 3,00,000 ఎలక్ట్రిక్ త్రీవీలర్స్‌ను విక్రయించింది. ఈ-కామర్స్, క్విక్ కామర్స్ సంస్థలు సరుకు డెలివరీ కోసం ఈవీలను ఎక్కువగా ఉపయోగిస్తున్నాయి. దీంతో ఈ విభాగంలో ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు అధికంగా అమ్ముడవుతున్నాయి. 2032 నాటికి 12.3 కోట్ల ఈవీలు భారతీయ రోడ్లపై పరుగు తీస్తాయని ఇండియా ఎనర్జీ స్టోరేజ్ అలయన్స్, కస్టమైజ్డ్ ఎనర్జీ సొల్యూషన్స్ సంయుక్త నివేదిక వెల్లడించింది. 2013-14 నుంచి 2025 మార్చి వరకు భారత్‌లో 59.25 లక్షల యూనిట్ల ఈవీలు అమ్ముడయ్యాయి. ప్రస్తుతం 44 లక్షలు రోడ్లపై పరుగుతీస్తున్నాయి.

### 2.5 నుంచి 3.5 రెట్లు

తెలంగాణలో ఈ ఏడాది ఒక రోజులో నమోదైన గరిష్ఠ విద్యుత్ వినియోగం దాదాపు 339 ఎంయూ. అదే ఆంధ్రప్రదేశ్‌లో తీసుకుంటే సుమారు 240 ఎంయూ. అంటే తెలుగు రాష్ట్రాల ఒక రోజు విద్యుత్ వినియోగంతో పోలిస్తే సుమారు 2.5 నుంచి 3.5 రెట్లు ఎక్కువ విద్యుత్తును.. 2024-25లో ఈవీ చార్జింగ్ స్టేషన్లు వినియోగించాయన్నమాట.

### ఈవీలు - చార్జింగ్ స్టేషన్లు

గత ఆర్థిక సంవత్సరంలో అమ్ముడైన ఈవీలు సుమారు 19.65 లక్షలు 2022 డిసెంబరు నాటికి దేశవ్యాప్తంగా ఉన్న ఈవీ పబ్లిక్ చార్జింగ్ స్టేషన్స్ 5,151 2022 డిసెంబరు నాటికి దేశవ్యాప్తంగా ఉన్న ఈవీ పబ్లిక్ చార్జింగ్ స్టేషన్స్ 5,151 ప్రస్తుతం తెలంగాణలో 976, ఏపీలో 616 కేంద్రాల 2013-14 నుంచి 2024-25 మధ్య అమ్ముడైనవి 59.25 లక్షల యూనిట్లు ప్రస్తుతం వినియోగంలో ఉన్నవి 44 లక్షలు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com